
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28, మార్చి 2025 | 16 పేజీలు


## సకాలంలో సెర్ప్ కింద నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలి




16లో.. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డి.ఎన్.లోకేష్ కుమార్

# సన్న బియ్యం పంపిణీకి..
# ముహూర్తం ఖరారు

- కొత్త కార్డులు పంపిణీ చేస్తే పెరగనున్న బియ్యం కోటా
- ఏప్రిల్ ఒకటి నుండి రేషన్ షాపుల ద్వారాసన్న బియ్యం పంపిణీ
- ఇక రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్ట
- ఇచ్చిన హామీ నిలుపుకుంటున్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు







ప్రభాతవార్త,జగిత్యాల బ్యూరో : కొంతకాలంగా పేద ప్రజలు సన్న బియ్యం పంపిణీకి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీ నిలుపుకునే ముహూర్తం ఖరారు అయింది. దశాబ్ద కాలం క్రితం చౌక ధరల దుకాణాల నుండి బియ్యంతో పాటు పలు నిత్యవసర వస్తువులను పొందిన ప్రజలు ప్రస్తుతం బియ్యానికి పరిమితమయ్యారు. పంచదార, నూనె, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించేవారు. ప్రస్తుతము దొడ్డు బియ్యంతో సరిపెట్టుకుంటున్నారు. పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పశువులకు దానగా ఉపయోగించటం , బయట వ్యక్తులకు అమ్ముకోవడం జరుగుతుండేది. ఎంతోమంది దొడ్డు బియ్యం తినలేక బయట వ్యక్తులకు అమ్మటంతో బియ్యం మాఫియా తయారయింది. ఇతర రాష్ట్రాలకు సైతం రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడి కేసుల పాలైన అక్రమార్కులు ఎంతోమంది ఉన్నారు.

2 లో..

## ఉద్యోగుల పి.ఎఫ్, ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

### వారధి సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి




16లో..

కరీంనగర్,ప్రభాతవార్త: వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది.సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది ..



16లో..

## నీటి సరఫరాలో ఇబ్బందులు
## ఇబ్బందులు రాకుండా చూడాలి

ముస్తాబాద్, ప్రభాతావార్త: మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా చిప్పలపల్లి గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరా పై అధికారులను ఆరా తీశారు. డిమాండ్ ఎం? సరఫరా ఎంత అని అడిగి తెలుసుకున్నారు.

## కొన్ని కులాల పేర్లు మార్పుకు కృషి



2 లో..

- చులకన భావంతో పిలిచే కులాల పేర్లను గౌరవప్రదంగా పిలిచేలా మారుస్తాం..
- అభ్యంతరాలు, సూచనల మేరకు కులాల పేర్ల మార్పు..
- బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి..
- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సమాజంలో నేటికీ చులకన భావంతో పిలిచే కులాల పేర్లను గౌరవప్రదంగా పిలిచేలా వాటిని మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. చులకన భావంతో కులాలను పిలవడం వల్ల ఆ కులస్తులు, పిల్లలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వారి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని హా మీ ఇచ్చారు. బీసీ కమిషన్ రెండో రోజు పర్యటన లో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా లో కమిషన్ పర్యటించింది. బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసి, ముందుగా కొండగట్టు దేవాలయాన్ని దర్శించు కున్నారు.

# సన్న బియ్యానికి ముహూర్తం ఖరారు

మొదటి పేజి తరువాయి..

గ్రామస్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు బియ్యం దందా కొనసాగింది. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రేషన్ బియ్యం క్వింటాలకొద్ది పట్టుబడటం పోలీసులు పెట్టి అందుకు బాధ్యులైన వారిని కటకటాల పాలు చేసిన సంగతి తెలిసిందే. నేటికీ రేషన్ బియ్యం దందా అక్కడక్కడ జరుగుతూనే ఉంది. ఒకవైపు పేద ప్రజల సంక్షేమాన్ని గుర్తించిన ప్రభుత్వం మరోవైపు అక్రమ రేషన్ బియ్యం మాఫియా కు అడ్డుకట్ట వేసేందుకు సన్న బియ్యం పేద ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా అందించాలని నిర్ణయించి బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ ఒకటి నుండి చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యం అందజేయనున్నారు. ప్రస్తుతము బయట దుకాణాల్లో 50 నుంచి 60 రూపాయలు చెల్లించి కిలో సన్న బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో పేద ప్రజలపై మోయలేని భారం పడుతుంది. సామాన్యుడి పరిస్థితి అధ్వానంగా తయారయింది. ఈ క్రమంలోనే ప్రభుత్వము సామాన్యుల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని సన్న బియ్యం పంపిణీ చేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని భావించింది. ఇక ప్రభుత్వము అందజేసే సన్నబియ్యం వండుకొని ప్రజలు తృప్తిగా తినవచ్చు. బయట అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసుకునే ఇబ్బంది తప్పనుంది. ప్రభుత్వము కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ మాసంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. సన్నాలకు ప్రభుత్వము 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నందున సన్నాల సాగు పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. ఏప్రిల్ లో కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తే బియ్యం కోట మరింత పెరగనుంది. పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పేద ప్రజలకు పంపిణీ చేస్తే బియ్యం మాఫియాకు తెరపడనుంది. పోలీసులకు కూడా పని తగ్గుతుంది. అక్రమ బియ్యం రవాణాపై నిరంతరము నిఘా ఉంచుతున్న పోలీసులకు కొంత మేరకు ఉపశమనం కలగనుంది. ఈనెల 30న సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నందున సివిల్ సప్లై గోదాముల నుండి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు బియ్యం తరలింపు ప్రారంభమైంది. కాగా రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. సన్నధాన్యం సాగు పెరగడంతో ధరలు తగ్గుతున్నాయి. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వము ఇస్తుంది. దీంతో సన్నాల సాగు భారీగా పెరిగింది. కారణంగా ధరలు తక్కుముఖం పట్టాయి. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా దీని ప్రభావం పడిందని బియ్యం ఎగుమతి దారులు పేర్కొంటున్నారు. బోనస్కు ముందు రాష్ట్రంలో ప్రీమియం రకం సన్న బియ్యం ధరలు కిలో 60 నుంచి 70 రూపాయలు ఉండగా ప్రస్తుతం 50 నుంచి 55 రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారు. కిలోకు 10 నుంచి 15 రూపాయలు ధర తగ్గింది. ఇక ముందు ముందు మరింత తగ్గవచ్చు అని భావిస్తున్నారు. ఉగాది పండుగ తర్వాత సన్న బియ్యం ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు. 2023 ఖరీఫ్లో రాష్ట్రంలో సన్నాల సాగు 38 శాతం ఉండగా 2024 ఖరీఫ్ లో 61 శాతానికి పెరిగింది. సన్నధాన్యం ఉత్పత్తి పెరుగుతున్న కొద్దీ బియ్యం ధరలు కూడా తగుముఖం పడుతున్నాయి.

# దారు సలాం మజీద్ లో ఇఫ్తార్ విందు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలోని దారు సలాం మజీద్ లో గురువారం సాయంత్రం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పవిత్ర ఉపవాసం ఉన్నవారికి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన అనుమాస రాజేందర్, ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లింలు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహమ్మద్ ప్రవక్త అల్లా బోధనలు చాలా మార్గదర్శమని ఆయన తెలిపారు. ముస్లిం సోదర, సోదరీమణులు అల్లా బోధనలు స్మరించుకుంటూ 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మజీద్ అధ్యక్షులు యాకూబ్ పాషా, తాజ్ పాషా, ఎండి. బషీర్ ఇమామ్, మొలి సాధిక్, భాష, అబ్దుల్ మోయిన్, కాలనీ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో అనుమాస రాజేందర్ ని, శ్రీపతి నరేష్ గౌడ్ స్వర్ణలత దంపతులను సన్మానించారు.

# కొన్ని కులాల పేర్లు మార్పుకు కృషి

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా ఆలయంలో చైర్మన్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు నేరుగా తారక రామ నగర్ లో వీర ముష్టి కమ్యూనిటీ భవనం, గాంధీ నగర్ లో గల దొమ్మర సంఘ భవనం లో బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని బీసీ కమిషన్ చైర్మన్ సూచించారుఅనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమాజం లో ఇప్పటికీ కొన్ని కులాల పేర్లు చులకన భావంతో పిలిచేలాగా ఉన్నాయని, తిట్టు పదాలుగా వాడుతున్నారని ఆవేదన వ్యకం చేశారు. బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై ఇప్పటికే తెలంగాణ బీసీ కమిషన్ అభ్యంతరాలు కోరిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల, జగిత్యాలలో పర్యటిస్తున్నామని తెలిపారు. కులాల పేర్ల మార్పులపై ఎవరికైనా అభ్యంత రాలున్నా, ఇతర పర్యాయపదాలు ఉన్నా తెలియజేయాలని కోరుతూ నోటిఫికేషన్ జారీ చేశామని వెల్లడించారు.

కమిషన్ కి వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా ఆయా కులాల పేర్ల మార్పుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ ఫలాలు బీసీ కులాల్లోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టి ఆమోదించిందని పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, ఇది భారతదేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. అనేక దశాబ్దాల నుంచి వెనుకబాటు గురైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పేర్కొన్నారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్న వారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని సూచించారు. పిల్లలను చక్కగా చదివించి మంచి ప్రయోజకులను చేయాలని, ఉన్నత స్థానాలు అధిరోహించేలా అన్ని రంగాల్లో వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరిస్తామని తెలిపారు. బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించామని గుర్తు చేశారు. త్వరలో మిగతా జిల్లాల్లో పర్యటించి, ఆయా బీసీ కులాల స్థితిగతులను నేరుగా తెలుసు కుంటామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన యువతీ యువకులు, రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### వీర ముష్టి కులం పేరు మార్చాలి,.

వీర ముష్టి అంటే పూర్వ కాలంలో యుద్ధ వీరులు గా వుండే వారని కాలక్రమేణా ముష్టి అనే పదం బిచ్చగాళ్ళు అడుక్కునే పర్యాయ పదం గా మారిందని వీరాముష్టి ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. తమ కులాన్ని వీర భద్రియ కులం గా మార్చాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. అలాగే తమకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### గడ వంశీయులుగా మార్చాలి.

కులం సర్టిఫికెట్లో తమ కులం పేరు ను గడ వంశీయులు గా మార్చాలని దొమ్మరి కుల సంఘం ప్రతినిధులు బిసి కమిషన్ చైర్మన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కులం పేరు దొమ్మరి ఉండడం వల్ల తాము సమాజంలో అనేక ఇబ్బందులు పడుతు న్నామని చులకన భావంతో చూస్తున్నారని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో తమ పిల్లలు అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. కులాలను అలా పిలవడం వల్ల ఎలాంటి ఆత్మ నూన్యత భావానికి గురికావద్దని చులకన భావంతో ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన, తహసిల్దార్ రామ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లేశం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలోని సురకాని మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో ఉండడంతో వారి కుటుంబాన్ని ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్న పరామర్శించి వారికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తూడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ కాశ్మీర్ టూ కన్యా కుమారి పాదయాత్ర

## -- గాంధీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ రెండు నుండి జరిగే రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బిజెపి నాయకులు పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించేలా మాట్లాడారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీ, రాజ్యాంగం కోసం బిఆర్. అంబేద్కర్ కష్టపడ్డారని, అలాంటి వారిని బిజెపి విస్మరిస్తుందని అన్నారు. బిజెపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకవిధానాలను దేశమంత టా వివరించాలని, వీధి, వీధికి ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియ జేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని, దానికి రాహుల్ గాంధీ పాదయాత్ర నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది కుమార్, రామారావు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బీడి కార్మికులకు రూ. 4వేల పెన్షన్ అమలు చేయాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం మండల రెవెన్యూ అధికారికి మహిళా బీడి కార్మికులకు 4 వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే సాధారణ మహిళలకు 2500 పెన్షన్ అమలు చేయాలని, సిలిండర్ సబ్సిడీ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ రూపకంగా ర్యాలీ చేపట్టి మహిళా బీడి కార్మికుల ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూసం రమేష్, మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జవాజీ విమల, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, జిల్లా నాయకులు రామంచ అశోక్, మహిళా బీడి కార్మికులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో అర్ధరాత్రి రామగుండం పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





పెద్దపల్లి పట్టణంలో బుధవారం అర్ధరాత్రి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సాగర్ రోడ్డు ప్రాంతంలో పెద్దపల్లి పోలీసులు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంను, ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలను, పట్టణంలోని ఎటిఎం సెంటర్‌లను సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగు తున్న వారిని ఆపి వారితో మాట్లాడారు. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్‌తోపాటు రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించారు. ఎటిఎం సెంటర్‌లను సందర్శించి, అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్‌తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సిసి కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి, సంబంధించిన అధికారులతో మాట్లాడి భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకులలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## దొంగతనం కేసులో నిందితునికి జైలు శిక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

దొంగతనం కేసులో నింధితునికి ఒక సంవత్సనర జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి గడ్డం మేఘన గురువారం తీర్పువెల్లడించినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండలంలోని ముస్కాన్ పేటకి చెందిన గుర్రం సుధాకర్ రెడ్డి అతని మోటార్ కాలిపోగా మరమ్మతుల నిమిత్తం మండల కేంద్రంలో ఉన్న మోటార్ వైడింగ్ షాపు యజమాని ఎర్రోజు వేణు గోపాలచారి వద్దకు తీసుకవచ్చాడు. మరమత్తుల కోసం ఇవ్వగా హోలీ పండుగ సందర్భంగా అందుబాటులో ఎవరు లేకపోవడముతో రాత్రివేళ గుర్తు తెలియని వ్యక్తులు మోటారు వైరు దాదాపు 40 మీటర్ల వరకు దొంగలించుకపోయారని ఇల్లంతకుంట పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగ అప్పటి ఎస్ ఐ రాజు కేసు నమోదు చేసి విచారణ చేపట్టాడు. వంతడుపుల గ్రామానికి చెందిన గొట్టెముక్కల కనకయ్యని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ఎస్సై రాజు కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్ది విక్రాంత్ వాదించగా సి.ఎం.ఎస్. ఆర్.ఎస్.ఐ. శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి గడ్డం మేఘన నిందితుడికి ఒక (1)సంవత్సనర జైలు శిక్ష విధించినట్లు ఇల్లంతకుంట ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చాకచక్యంగా దొంగ పట్టివేత

### - మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:




ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న దొంగను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగ నుండి మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. గంభీరావుపేట మండలం జగదాంబ తండా కు చెందిన బాదావత్ గోపాల్ బుధవారం రాత్రి తన కోళ్ల షెడ్డు వద్ద పనులు ముగించుకొని అతని ద్విచక్ర వాహనాన్ని షెడ్డులో ఉంచి తాళం



వేసి వెళ్లారు. మరుసటి రోజు తెల్లవారి వచ్చి చూడగా ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారని గమనించి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్ సిబ్బంది గురువారము వాహనాలు తనిఖీ చేస్తుండగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ మునీర్ ను పట్టుకొని విచారించి అతని వద్ద దొంగిలించబడ్డ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కామారెడ్డికి చెందిన మరో రెండు ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు నిందితుడు విచారణలో తెలిపినట్లు ఎస్సై వివరించారు. నిందితుని నుండి వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. అనుమానాస్పద వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి పట్ల పోలీస్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎస్ఐ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గంట వ్యవధిలోనే చాకచక్యంగా దొంగను పట్టుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ బాల శ్రీనివాసును ఎస్ఐ అభినందించారు.

## మొలంగూర్ దుర్గా వైన్స్ లో చోరీ

శంకరపట్నం, ప్రభాతవార్త:

శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న దుర్గా వైన్స్ షాపులో చోరీ జరిగినట్లు వైన్ షాప్ యజమాని గాజుల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి వైన్ షాప్ కి తాళాలు వేసి యధావిధిగా గుమస్తాలు ఇంటికి వెళ్లారు గురువారం ఉదయం షాప్ తెరిచి షాపు లోపటికి వెళ్లి చూడగా దుర్గా వైన్స్ పై కప్పును ఇనుప రేకు ను కట్ చేసి అందులో నుండి దొంగలు లోపలికి దూరి క్యాష్ కౌంటర్ ను పగలగొట్టి అందులో ఉన్న కొంత డబ్బు మద్యం సీసాలను, సీసీ కెమెరా డి వి ఆర్ ను దొంగిలించి నట్లు తెలిపారు. చోరీ సమాచారాన్ని కేశవపట్నం పోలీసులకు అందించడంతో ఎస్సై కొత్త పెల్లి రవి. ఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లుస్ టీము ను పిలిపించి నమూనాల సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి
## 6 గురి అరెస్ట్ .రూ. 32వేల 490
## రూపాయల నగదు స్వాధీనం

మేడిపల్లి, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండలం లోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో 6 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 32వేల 490నగదు, 6 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో సీసీఎస్ సి.ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్, కానిస్టేబుళ్లు వినోద్, రమేష్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు యువకులు పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా గంజాయి లభ్యం కావడంతో స్టేషన్కు తరలించారు. పట్టుబడిన నిందితులు బీహార్ రాష్ట్రానికి చెందిన నీరజ్ కుమార్ 20, సోను కుమార్ 19, దిలేందర్ కుమార్ 29 ,లుగా గుర్తించారు. వారి వద్ద నుండి సుమారు 1 కిలో 180 గ్రాముల బరువు గల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మహిళను వేధింపులకు గురి చేసిన వ్యక్తి అరెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




గోదావరిఖని గంగా నగర్‌కు చెందిన ఓ మహిళను వేధించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. గురువారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. మహిళను వేధించిన సుందిళ్ల గ్రామానికి చెందిన బోగిరి విజయ్ కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మహిళ తెలిసినతనని ఫోన్‌లో మాట్లాడినందుకు ఫోన్ రికార్డును ఆసరాగా చేసుకొని మహిళను వేధించడం మొదలు పెట్టాడని, దీంతో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని, విచారించి, విజయ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మహిళలకు, ఆడపిల్లలకి తెలిసిన వ్యక్తులైన, తెలువని వ్యక్తులతోనైనా ఫోన్లలో, సోషల్ మీడియాలలో ఎక్కువసేపు మాట్లాడటం కానీ, మెసేజ్‌లు పంపడం కానీ, ఫోటోలు షేర్ చేయడం గానీ చేయకూడదని, వాటి వల్ల సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలు ఎలాంటి ఫోటోలను గానీ, వీడియోలను గానీ పోస్ట్ చేయకపోవడం మంచిదని సూచించారు. ముఖ్యంగా వారి కుటుంబానికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరస్తులు మహిళల యొక్క ఆడపిల్లల యొక్క ఫోటోలను మార్ఫింగ్ చేసి వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఫోటోలను, వీడియోలను పోస్ట్ చేయరాదని విజ్ఞప్తి చేశారు.

## నర్సింగాపూర్‌లో యూట్యూబర్లపై దాడి

చందుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:

ఫోక్ సాంగ్ చిత్రీకరణ కోసం నర్సింగాపూర్ గ్రామానికి వచ్చిన యువతులపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్,గజ్వేల్,కరీంనగర్, వివిధ ప్రాంతాలకు చెందిన యువతులు మండలంలోని మూడపల్లి, నర్సింగాపూర్ ప్రాంతాలలో సాంగ్ చిత్రీకరణ కోసం నర్సింగాపూర్ గ్రామానికి రాగా షూటింగ్ అనంతరం గ్రామానికి చెందిన సమీప బంధువుల ఇంట్లో విడతిలో ఉన్నారు. గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి మద్యం మత్తులో యువతులపై దాడి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించినట్లు యువతులు వెల్లడించారు. దీంతో డయల్ 100 కు కాల్ చేసిన యువతులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ బృందం యువతులకు రక్షణ కల్పించారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజయ్య వెల్లడించారు, గ్రామంలో కొత్త వ్యక్తులు కనబడడంతో ఘర్షణ జరిగినట్లు తెలిసింది. చివరికి ఇరువురు రాజీకి వచ్చినట్లు సమాచారం.

## వెండి వస్తువులను దొంగిలించిన ఇద్దరి దొంగల అరెస్ట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ లోని మంజునాథ జ్యూయలర్స్ లో వెండి ఆభరణాలు దొంగతనం చేసిన ఇద్దరిని గురువారం అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఇటీవల సూపర్ బజార్ లోని మంజునాథ జ్యువెలర్స్ లో ఆభరణాల కొనుగోలు పేరుతో గుర్తు తెలియని ఇద్దరు మహిళలు వెండి పాయలలు దొంగలించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితురాళ్లను గుర్తించి వారి కోసం పోలీసులు గాలిస్తుండగా గురువారం హుజురాబాద్ బస్టాండ్ లో వారిని పట్టుకున్నారని, వారి వద్ద నుండి దొంగిలించిన వెండి వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపారస్తులు సీసీ కెమెరాలను తమ దుకాణాలలో అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్‌కె. యూనస్, అహ్మద్ అలీ, పోలీసులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఏరియా అస్పత్రి ని సందర్శించిన కేంద్ర బృందం

కోరుట్ల, ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యము, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధులు డా . రమణ, డాక్టర్ శ్రీనివాస్ లు గురు వారం కోరుట్ల ఏరియా ఆసుపత్రి ని సందర్శించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్య కార్యక్రమాల అమలు, సిబ్బంది నియామకం, నిధుల వినియోగం గూర్చి చర్చించారు. కేన్ద్రం లో జాతీయ స్థాయిలో అమల వుతున్న ఆరోగ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయి లో ఎలా నడుస్తున్నాయని పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ ద్వారా లబ్ధి పొందిన వివిధ వ్యక్తులను కలిసి ఆరోగ్య సేవలు అందుచున్న విధానాన్ని వారితో ముఖాముఖి సంభాషణ ద్వారా!! తెలుసుకోవడం జరిగింది. ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక వసతులు, లాబ్ సేవలు, గర్భిణి లకు, ప్రసవానంతరం తల్లు లకు అందించే సేవలు, పిల్లల వ్యాధినిరోధక టీకాలు, యుక్త వయస్సు వారికి ఆరోగ్యము, ఫ్యూబార్టి!! సమయం లోవచ్చే మార్పులు, వారికి కౌన్సిలింగ్ చేయడం, అసంక్రమిక వ్యాధులకు, సంక్రమిక వ్యాధులకు అందించే సేవలను, మందుల నిలువలు,నిధు!!ల వినియోగం గురించి క్షున్నంగా సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఆరోగ్య సేవలపట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. అనంతరం ఐ సి టి సి సెంటర్, టీబీ యూనిట్లను సందర్శించి ఆన్ హ్యాండ్ క్షయ వ్యాధిగ్రస్తుల



కేసులు ఎన్ని ఉన్నాయని, వారందరికీ చికిత్స అందించే కార్డ్స్ ఉన్నాయా లేవా అని సరి చూశారు. నిక్షయ పోషణ యోజన కింద వారందరికీ డబ్బులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నెలా ప్రిజంటివ్ టెస్టింగ్ ఎక్కువగా జరిగేలా చూడాలని తద్వారా ఏ ఒక్క టీబీ కేసు తప్పిపోకుండా చికిత్స అందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ లక్షి ్మ, ఈఎన్టి డాక్టర్ రమేష్ ,జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి తులసి రవీందర్, హెచ్ ఈ. తరాల శంకర్, సూపర్వైజర్ బి.మురళిధర్, సీనియర్ ఫార్మసిస్ట్ ఉదయ ప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎం ఘన సన్మానం

**జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి**

**జీవన్ రెడ్డి అనుభవం పార్టీకి ప్రభుత్వానికి అవసరం**

**సీఎం రేవంత్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి చేసిన సేవలు మరువలేనివాని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పదవి కాలం నేటితో ముగియగా, గురువారం నాడు లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసన మండలిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీవన్ రెడ్డి పార్టీకి ప్రభుత్వానికి ఎప్పుడు కూడా సలహాలు సహకారం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ




అధికారం లేనినాడు గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు టిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసిన నాయకుడని అని కొనియాడారు.జీవన్ రెడ్డి సేవలు ఎప్పుడు కూడా పార్టీ, ప్రభుత్వం ఎప్పుడు మర్చిపోదని వారి సేవలు ఉపయోగించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ..బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. గురువారం రోజున బీడి వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని ఆరు లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని, వినిమయ ధరల పెరుగుదలసూచిక ప్రకారం 14 పాయింట్లు పెరిగిందన్నారు. ఒక పాయింటుకు పది పైసలు చొప్పున 10.40 పైసలు పెరుగుతుందని, దీని ప్రకారం వేయి బీడీలు చుట్టినందుకు మొత్తం 261.97 పైసలు ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని బీడీ యజమానులకు నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. నెలసరి ఉద్యోగులకు చేకర్స్ కు ప్యాకర్స్ కు పెరిగిన కరువు భత్యం చెల్లించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎండి మోలానా,ఎండి ముక్రం, కొక్కుల శాంత, చెన్న విశ్వనాథం,ఎన్నం రాధ, మునుగురి హనుమంతు, వెన్న మహేష్, అందే వంశీకృష్ణ, రాడం అశోక్, భాగ్య, గంగు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రావు పేట నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో రామకృష్ణ


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని మోహన్ రావు పేట్ గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ఎండిపోకుండా వాటరింగ్, పండ్ల మొక్కలు ఎక్కువగా పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఇంటి పన్ను వసూలు 100!! పూర్తి చేయాలని, కార్యదర్శిని ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత,ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# కథలాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం.

**కథలాపూర్ ( మార్చి 27 ప్రభాతవార్త)** లయన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం సిరికొండ గ్రామంలో నిర్వహించారు రేకుర్తి కంటి హాస్పిటల్ వారి సహకారంతో సుమారు 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఆపరేషన్ అవసరమైన వారు 50 మందిని రేకుర్తి ఐ హాస్పిటల్ కు పంపించారు ఇట్టి కార్యక్రమంలో రేకుర్తి కంటి డాక్టరు ప్రభాకర్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిడుగు సంజీవరెడ్డి,సెక్రెటరీ ఎల్లాల ప్రతాపరెడ్డి, క్యాషియర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మరియు లయన్స్ క్లబ్ సభ్యులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి. అల్లె పరమేశ్వర్,ప్రతాప్ రెడ్డి సతీష్ ,జనార్దన్ రెడ్డి, కిషన్ రెడ్డి, రవి, ఆర్ఎంపీ డాక్టర్లు,రాజ శేఖర్ మరియు మక్ధూమ్ పాషా పాల్గొన్నారు






# వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

కోరుట్ల, ప్రభాతవార్త ..

వరకట్న వేధింపు కేసులో ఒకరికి ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. 4వేల జరిమాన విదిస్తూ కోరుట్ల జెఎఫ్సిఎం జడ్జి పావని తీర్పునిచ్చారు. సీఎస్ఎం ఎస్ఐ కథనం ప్రకారం కోరుట్ల కు చెందిన రాముకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన యశోదకు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత అదనపు కట్నం తేవాలంటూ రాము తన భార్య యశోద ను తరుచూ వేధించేవాడు. ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పలు పంచా యతీలు సైతం జరిగినా, రాము మారకుండా మరోసారి తన భార్యను వేధించడం తో పాటు 2016 జూన్ లో అదనపు కట్నం కోసం వేధిస్తూ, బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. బాధితురాలు కోర్టు ద్వారా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, తమ వాదన విని ంచగా నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారా గార శిక్షతోపాటురూ.4వేలజరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

**ఆస్తి పన్ను బకాయిలపై 10!!**

**పెనాల్టీ చెల్లించండి..**


**90!! మాఫీ పొందండి...**



**కోరుట్ల, ప్రభాతవార్త** పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని,ఆస్తి పన్ను బకాయిలపై 10!! పెనాల్టీ చెల్లించి, 90!! మాఫీ పొందాలని మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పన్నుల వసుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ఇంటి, వ్యాపార సంస్థల యజమానులు తమ యొక్క ఆస్తిపన్ను బకాయిలను 202425 వరకు 10!! పెనాల్టీతో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ ప్రవీణ్ కుమార్, మేనేజర్ క్రాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయంలో సమీక్ష సమావేశం

**చండూరు,27మార్చి,ప్రభాతవార్త:** చండూరు ఎంపిడివో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీదేవి పాల్గొని ఉపాదిహామీ పనుల వివరాల గూర్చి పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ప్రతి గ్రామంలో పనులు ప్రారంభించాలని,ప్రతి కూలీకి వందరోజులు పని కల్పించాలన్నారు.గ్రామంలో ఎక్కడెక్కడ పనులు ఉన్నాయో ముందస్తుగా గుర్తించి పనులు చేయించాలని కోరారు.ఈ సమావేశంలో డిపివో ,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సర్పంచులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

**దావసంత సురేష్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం రోజున బిఆర్ఎస్ సర్పంచుల పై అక్రమంగా పెడుతున్న కేసుల గురించి జిల్లా ఎస్పీ ని కలిసి సరైన న్యాయపాలన అందించాలని కోరిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో ఫ్రెండ్లీ పోలీసులతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని బిఆర్ఎస్ కార్యకర్తలను నాయకుల్ని భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసులు రాజ్యాంగానికి చట్టానికి లోబడి పని పనిచేయాలన్నారు అలాకాకుండా ఒక పార్టీకి లోబడి పని చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు అని ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రజా సమస్యలపై పోరాడుతూ మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండగడుతూ పోరాటం సాగిస్తామన్నారు వారి వెంట మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావ్ పాక్స్ చైర్మన్లు సాగర్ రావు మైపాల్ రెడ్డి మధుసూదన్ మాజీ ఏఎంసి చైర్మన్ జనగం శ్రీనివాస్ జగిత్యాల రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు తుమ్మ గంగాధర్ మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి ప్రవీణ్ తిరుపతి ఎల్లా రాజనర్సు రాజన్న కరుణాకర్ మల్యాల మండలం మాజీ కో ఆప్షన్ అజార్ నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీలలో అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పర్యటనకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు వచ్చిన సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ వారితో మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయంతో పాటు బీసీ లలో ఉన్న అట్టడుగు కులం కు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని అది బీసీ రిజర్వేషన్ వర్గీకరణ అనగా ఏ బి సి డి ఇ లలో పునర్ వర్గీకరణ జరుగుతేనే అది సాధ్యమైతుందని సంఖ్యాబలం ఆధారంగా బీసీలలోని కొన్ని కులాలు మాత్రమే విద్యా, ఉద్యోగాల్లో,రాజకీయాల్లో రాణిస్తున్నారని కావున అట్టడుగు స్థాయిలోని కులం కు కూడా రాజకీయ,సామాజిక, ఆర్థిక ఫలాలు అందాలి అంటే కచ్చితంగా బీసీలలోని గ్రూపులను తిరిగి పునర్విభజన చేయాలని అలాగే బీసీ కుల గణన జరుగుతున్న సమయంలో జగిత్యాల జిల్లాలో వలస వెళ్లే వారి సంఖ్య అధిక మొత్తంలో ఉంటుందని వీరు గల్ఫ్ కు, బొంబాయి, భీమండి సోలాపూర్ తదితర ప్రాంతాలకు వలస వెళ్తారు కనుక ఇటువంటి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అటువంటి కుటుంబాలను ఎన్ని ఉన్నాయో గుర్తించి వాటిపై ఒక ఆలోచన



చేయాలని వారి సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, రాగిళ్ల నారాయణ, రాపర్తి రాజన్న, రాపర్తి మహేష్, వెన్న మహేష్, సిరిపురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ఒక యజ్ఞంలా నిర్వహించాలి

కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

ఆదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారుజిల్లాలో రానున్న రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియను ఒక యజ్ఞంల చిత్తశుద్ధిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యాసంగి ధాన్యం సేకరణ పై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు తేకుండా వ్యవసాయ అధికారులు చూడాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి.హెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలదే కీలకపాత్ర అన్నారు. పౌరసరఫరాల శాఖ సూచనల ప్రకారమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలులో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు తెచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను నిర్ధారించాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జితేందర్ ప్రసాద్ జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు వివరాలను తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, సహకార, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ, రవాణా, లీగల్ మెట్రలజి

# ప్రభుత్వ కళాశాలలో చేరండి

## ప్రభుత్వం నాణ్యమైన విద్య కోసం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుంది

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి అని మండల కేంద్రంలో ఇండో ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రచారం ప్రారంభించారు. పదవ తరగతి పాస్ అయిన తర్వాత విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య బోధనకై ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కకల్పిస్తుందన విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి తమ బంగారు భవితకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.అనిల్ కుమార్, డా. పి. తిరుపతి, కె. శ్యామ్ కుమార్, వి. అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసిన మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మెట్ పల్లి సి.ఐగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# జగిత్యాల వార్త



# సింజెంటా కంపెనీ వారి ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన సదస్సు

రాయికల్ ప్రభాతవార్త:



రామాజీపేట గ్రామములో శ్రీ సాయి గణేష్ సీడ్స్ పెస్టిసైడ్స్ వారి ఆధ్వర్యంలో సింజెంటా కంపెనీ వారి ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ మృదుల మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మామిడి తోటలో ఆశించిన దిగుబడి రావడం లేదని దీనికి గాను కంపెనీ వారు జూన్, జూలై మాసాల నుండి చేయవలసిన పనులు మరియు ఏ నెలలలో ఎటువంటి పోషకాలు మొక్కకి అందించాలి, కొమ్మ కత్తిరింపులో చేయవలసిన మేళకువలు, పూత పిందె సమయములో వ్యాది దశను ముందుగానే పసిగట్టి దానికి సంబందించిన పిచికారి పనులు సరైన సమయం లోపల ఉండే విదముగ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే సదరు రైతుల నుండి వివిద రకాల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వాటి రక్షణకై తగు చర్యలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్లు రాజావీర్,గంగాధర్ కంపెనీ ప్రతినిధులు టెరిటరీ మేనేజర్ అశోక్ మరియు ఎండిఓ నరేందర్, శ్రీనివాస్ మరియు రైతులు ప్రభాస్ ,రాజేశ్వరరావు, రామ్ రెడ్డి,అర్జున్,నరసయ్య,లింగారెడ్డి తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన మాజీ మంత్రులు, మాజీ శాసనమండలి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాసనమండలి లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని మాజీ మంత్రివర్యులు, తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి రాజేశం గౌడ్, మాజీ మంత్రులు నేరెళ్ల ఆంజనేయులు, సుద్దాల దేవయ్య మరియు మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ గౌడ్, డాక్టర్ నగేష్, డాక్టర్ లింగయ్య, రవీందర్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి , శాసనమండలి సభ్యులు భాను ప్రసాద్ శాసనమండలి సభ్యులు మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలవడం జరిగింది. అనంతరం మాజీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యుల సంఘం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేసి పలు విషయాలు చర్చించడం జరిగింది. అనంతరం శాలువా తో సన్మానించడం జరిగింది.

# ఘనంగా హీరో రాంచరణ్ జన్మదిన వేడుకలు

జగిత్యల టౌన్ ప్రభాత వార్త:




చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ జగిత్యాల ప్రజా సేవా సమితి అద్వర్యం లో గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు శివ గాయత్రి వృధాశ్రమంలో మెగా అభిమానులు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి,పండ్ల పంపిణి చేసారు. ఈ వేడుకలో జగిత్యాల జిల్లా చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ ప్రజా సేవా సమితి ఫౌండర్ మరియు అధ్యక్షులు ఎండీ పాషా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వొడ్నాల రాజేష్, డైరెక్టర్ కస్తూరి వెంకట రమణ, పెండెం గంగాధర్,మరియు అభిమానులు పాల్గొన్నారు

# రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చక్కర కర్మాగారం తెరిపించాలి

**శాసన సభ సమావేశాల జీరో అవర్‌లో**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

కోరుట్ల నియోజకవర్గంలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్లో షుగర్ ఫ్యాక్టరీని రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రారంభించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం అసెంబ్లీ సమావేశాల జీరో అవర్ లో సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షుగర్ ఫ్యాక్టరీగత ప్రభుత్వం తదనంతరం ప్రైవేటు పరం అయ్యిందని, కేసీఆర్ 201415 లో ఒక సహకార సంఘం ఏర్పాటు చేసి, షుగర్ ఫ్యాక్టరీ పై అధికారం రైతులకే ఇద్దాం అని ఆలోచన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కమిటీ వేస్తాం అన్నారు..కాని గతంలో దివంగత ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ను కానీ, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న నన్ను కమిటీ లో చేర్చలేదన్నారు. అలాగేమా తండ్రి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కూడా చెరుకు రైతుల పక్షాన నిరాహార దీక్ష చేశారని తెలియచేశారు. భవిష్యత్తులో రైతాంగానికి ఇబ్బందులు లేకుండా మా నియోజకవర్గంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ని తెరిపించాలని, అక్కడి చెరుకు రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురా



వడానికి కమిటీ లో ఎమ్మెల్యే గా నాకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తు లో రైతాంగ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల శాఖ మంత్రి త్వరగా చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే సంజయ్ కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్**

**నాయకుడు కృష్ణారావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకోసం నిధులు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని రామలచ్చక్క పేట గ్రామంలోని మాదిగకుంట చెరువు పునరుద్ధరణ అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ.12 లక్షల 53 వేల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని అన్నారు. నిధుల మంజూరికి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సహకరించిన రాష్ట్ర భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, నాయకులు జుంబర్తి ఖాసీం, చిలివేరి దిలీప్ గౌడ్, కానకట్టు శేఖర్, భూమేష్, షేక్ మహమ్మద్, గంగాధర్, లక్ష్మారెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా మత్స్య పారిశ్రామిక**

**సహకార అధికారి మనోజ్ కుమార్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మత్స్య కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధికారి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. మెట్ పల్లి పట్టణంలో అంతర్జాతీయ మత్స్య సహకార సంవత్సరం 2025 సమావేశ కార్యక్రమంలో భాగంగా, ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మెట్పల్లి సందర్శన కార్యక్రమం గురువారం ఘనంగా చేపట్టారు. ఇట్టి సందర్శన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సహకార సంఘ అధికారి మనోజ్ కుమార్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క మత్స్య కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందాలని, 70 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క కార్మికుడు ఇన్సూరెన్స్ లో పేరు నమోదు చేసుకోవాలని, ఇన్సూరెన్స్ కోసం కార్మికులకు ప్రభుత్వం రూ. 350 లు ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ రూపంలో ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులు చెల్లిస్తుందని, దీనిని మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్యకారులకు సంచార వెహికల్స్, చేపల వంటకాల వాహనం, చేపల రవాణా వాహనాలు సబ్సిడీతో గలవి ప్రభుత్వ ఆదేశాలు వస్తే సొసైటీకి సమాచారం ఇస్తామని, వాటికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు పట్టణ మత్స్య పరిశ్రమకు తెలియజేస్తామని, వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే చెరువుల్లో పెంచడానికి ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లలు సకాలంలో వచ్చే విధంగా, ఎక్కువ చేపలు వచ్చేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి మత్స్య కార్మికులకు పలు ప్రభుత్వ పథకాల లబ్ధి



విషయాలు తెలియజేసిన అధికారులకు మర్యాద పూర్వకంగా ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దిన్, ఫీల్డ్ అధికారి అశోక్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, కుడుముల సాయన్న ,మగ్గిడి సురేష్ ,ఆర్మూర్ గంగన్న, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, పరిమి నరసయ్య, పారిపెల్లి రమేష్, మాన్కాల పోచయ్య , మాన్కాలచిన్నయ్య, ఆర్మూర్ రాజేష్ ,ఆర్మూర్ నరేందర్ ,తోపారం నాగయ్య గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఫోన్ అపహరించిన వ్యక్తి అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని గాంధీ రోడ్ లో ఈ నెల 22న బస్ స్టాప్ లో వేచి ఉన్న వ్యక్తి వద్ద నుండి ఫోన్ అపహరించిన వ్యక్తిని 3 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కరీంనగర్ మండలం చేగ్రుతికి చెందిన సంతోష్ గాంధీ చౌరస్తాలో ఉంటున్న తన సోదరుని ఇంటికి వచ్చాడు. బస్టాప్ వద్ద వేచి ఉన్న సమయంలో ఆటోలో వచ్చిన వ్యక్తి సంతోష్ ఫోన్ అపహరించాడు. ఈ పెనుగులాటలో కింద పడిన సంతోష్ కు తనకు గాయం కావడంతో ఆస్పత్రిలో చేరాడు. కోలుకున్న అనంతరం త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా ఆధారంగా నిందితుడు హుస్సేన్ పురకు చెందిన గుర్తించి గురువారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

### సబ్సిడీ కింద అందుబాటులో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా రైతులకు ఎస్సీ, ఎస్టీ జనరల్, చిన్నా సన్న కారు మహిళ రైతులకు ఎస్ఎంఏఎం పథకం కింద రోటవేటర్లు, స్ప్రేయర్లు విత్తన, ఎరువులు వేసే యంత్రాలు, అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల రైతులు అప్లికేషన్ ఇవ్వగలరని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు

## ప్రణాళిక బద్ధంగా త్రాగునీటి సరఫరా పై శ్రద్ధ చూపాలి

డిపిఓ జగదీశ్వర్

శంకరపట్నం, ప్రభాతవార్త:

రానున్న వేసవికాలంలో గ్రామాల్లో మంచినీటి సరఫరాపై ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి నీటిని అందించాలని డిపిఓ జగదీశ్వర్ అన్నారు. మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం వేసవిలో తాగినీటి ఎద్దడి నివారణకు గ్రామ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన డిపిఓ జగదీశ్వర్ మాట్లాడారు వేసవిలో గ్రామా ప్రజలకు మంచినీటి సరఫరాపై ఏలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మంచినీటినీ అందించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, కారోబారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నీటి ఎద్దులని నివారించి ప్రజలకు తాగునీరు పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ పాత శ్రీనివాస్ డి వసివుద్దీన్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మిషన్ భగీరథ ఈ ఈ అంజన్ రావు డి ఈ వసీయోద్దీన్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థికి అస్వస్థత

**-నిలకడగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితి**

**-విద్యార్థిని పరామర్శించిన**

**జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రశాంతంగా ఉండగా..తిరిగి గురువారం ఉదయం 8వ తరగతి విద్యార్థి, మెట్పల్లి కి చెందిన రాపర్తి హర్ష అస్వస్థతకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే..హర్ష కుడి చేతి నొప్పితో పాటు, కళ్ళు తిరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ మాదవిలత కు ఉపాధ్యాయులు తెలుపడంతో, వెంటనే ప్రిన్సిపాల్ మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ కు సమాచారం అందించి, సదరు విద్యార్థిని కోరుట్ల పట్టణంలోని డాక్టర్ రవి కిరణ్ చిల్డ్రన్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం పంపడం జరిగింది. సదరు విద్యార్థిని పరిశీలించిన డాక్టర్ ఏదో చీమలు కరిస్తే వచ్చినట్లు, శరీరంపై చిన్నపాటి గాట్లు లాగా ఉన్నాయని అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉండడం వలన ఇంటికి పంపించారు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కోరుట్ల హాస్పిటల్లో అడ్మిట్ అయిన విద్యార్థిని పరామర్శించారు. ఐలాపూర్ వైద్యాధికారికి పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డాక్టర్ సమీనా పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గురుకులంలో 56 మంది విద్యార్థులకు స్కిన్ ఎలర్జీలు, కడుపునొప్పితో బాధపడుతున్న వారికి చికిత్స అందించారు. పరిసరాలను పరిశుభ్రం చేయవలసిందిగా ప్రిన్సిపాల్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థి హర్ష కు అశ్వస్థత విషయమై మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, విద్యార్థి తండ్రి తో మాట్లాడి, విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని వారు తెలిపారు.

## నీటిని పొదుపుగా వాడాలి

**-మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో సరఫరా అయ్యే మంచి నీటిని ప్రజలు పొదుపుగా వాడాలని మున్సిపల్ కమిషనర్ తొగిటి మోహన్ అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ ముందర వాటర్ సప్లై లీకేజి మరమ్మత్తు పనులను గురువారం కమిషనర్ మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో వాటర్ లీకేజ్ లేకుండా, మంచినీరు కలుషితం కాకుండా చూడాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగాలని, ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సిబ్బందిని ఆదేశించినారు. ప్రజలు మిషన్ భగీరథ నల్లనీరు పట్టుకోకుండా రోడ్లపై వదిలేసినచో అట్టి నల్లాలను డిష్ కనెక్ట్ చేయాలని తెలిపారు. నల్ల బిల్లులు కట్టని వారు వెంటనే కట్టాలని, మున్సిపల్ సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యంల వహించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి స్వాతంత్రం తెచ్చింది,తెలంగాణకు స్వేచ్ఛ స్వతంత్రాలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశానికి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల పాదయాత్ర కోఆర్డినేటర్ చిలుక రమేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రశ్నించే హక్కునిచ్చి అధికారులకు,నాయకులకు పని చేసే బాధ్యతను గుర్తుచేసేది రాజ్యాంగం అని అన్నారు.రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని తెలిపారు.రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలనే బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని పేర్కొన్నారు.కష్టపడ్డ నేతలందరినీ పార్టీ విస్మరించదు,అందరికీ సముచిత స్థానం కల్పిస్తది అని అన్నారు.దళిత,బడుగు,బలహీన వర్గాల కోసం సమాన హక్కుల కోసం రాజ్యాంగం రచించబడ్డదన్నారు.ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమే అని తెలిపారు.75 సంవత్సరాలు అనేక పార్టీలు దేశాన్ని పాలిస్తే సింహ భాగం కాంగ్రెస్ పార్టీ పాలించింది అని అన్నారు.అందులో ఎవరు కూడా రాజ్యాంగాన్ని ముట్టుకొనే ప్రయత్నం చేయలేదు,కానీ ఎవరికి రాని దురాలోచన బిజెపికి వచ్చింది అని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా కూడా అన్ని ఆరు గ్యారంటిలను అమలు చేసే దిశగా పని చేస్తున్నాం అని అన్నారు.బీసీ కుల గణనన చేసి అన్ని వర్గాలకు న్యాయం చేసేలా చేసిండు ముఖ్యమంత్రి అని తెలిపారు.ఎన్నో యేండ్ల కల ఎస్సి వర్గీకరణ కు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప జేసినం అని అన్నారు.తీర్మానాన్ని పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్రంలో ఉన్న బీజేపీ దే అని తెలిపారు.దేశ సమగ్రత, సారబౌమదికారన్ని కాపాడానికి ఇందిర గాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలు కోల్పోయారు అని తెలిపారు.స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాస్ పథకం కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు.బిఆర్ఎస్ నాయకుల్లా దోచుకోలేదు,ప్రజలకు పంచిపెట్టినం అని అన్నారు.రాజ్యాన్ని విస్మరించే విదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల జేఏసీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల తాజా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు సిరిసిల్ల జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు,రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి గణప శివ జ్యోతి,మాజీ సర్పంచుల జిల్లా జేఏసీ కార్యవర్గ సభ్యులు కొయ్యాడ రమేష్, సురభి నవీన్ రావు లు ఉన్నారు.అరెస్ట్ అయిన మాజి సర్పంచ్ లను పోలిస్ స్టేషన్ కు వెళ్లి మాజి జడ్పీటీసీ కోడి అంతయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న,బిఆర్ఎస్ నేతలు మదన్,ప్రేమ్ లు ఖండించి సంఘీభావం తెలిపారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

ఇల్లంతకుంటప్రభాతవార్త..

మండల కేంద్రములో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం గురువారం జరిగింది.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల ఇంచార్జ్ సూర దేవరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడమే బీజేపీ లక్ష ్యమన్నారు. బీజేపీ దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంట్ లో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంకు పిలుపునిచ్చారని సూచించారు.జనవరి 3న ప్రారంభించబడిన ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు ఈ కార్యక్రమం ప్రతి గ్రామములో ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ యువజన అధ్యక్షులు అంతగిరి వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య, మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు అల్లేపు రజినీకాంత్, వీరేశం, మైనార్టీ అధ్యక్షులు ఎండి జమాల్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## గోపాలరావుపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైనా ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ అందిచడమే ప్రభుత్వ లక్ష ్యం అని తెలిపారు.పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుంది అని అన్నారు.ఈ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ,మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కడరి సునీల్ రెడ్డి,మండల నాయకులు మీరలా శ్రీనివాస్ యాదవ్,సీనియర్ నాయకులు కూతురి రాజు,ఎడ్ల ప్రేమ్ కుమార్,కొండవేని రవి,కాసర్ల లిజిపురెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## నర్సక్కపేటలో సి సి రోడ్డు పనులు ప్రారంభం.

ఇల్లంతకుంటప్రభాతవార్త..

, నర్సక్కపేట గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో గురువారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. అంతేకాకుండా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సహకారముతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 1కోటి 30 లక్షలు నిధులు మండలములోని ఆయా గ్రామాల రోడ్ల అభివృద్ధి కి కేటాయింపు జరిగినట్లు పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి,బోల్ల రాంరెడ్డి, మాజీ సర్పంచి మాధవరెడ్డి, బండి భాస్కర్ రెడ్డి, భెంద్రం సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుంకపాక చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వీర్నపల్లి అడవిపదిర గ్రామాల్లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త



మండలంలోని అడవిపదిర గ్రామంలో గ్రామాశాఖ అధ్యక్షులు పని నర్సింగం ఆధ్వర్యంలో గుర్రపు రేణకు 60 వేలు, నల్లూరి పుష్పలతకు 40 వేలు,వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెడతానపెల్లి చంద్రమోళి ఆధ్వర్యంలో చిదుర రవీందర్ కు 60 వేల రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు,సీనియర్ నాయకులు కడర్ల నరేందర్, గుర్రపు నరేష్, గంగుల మహేష్, కంచర్ల రమేష్, దార్ల తిరుపతి పాల్గొన్నారు


## ఇల్లంతకుంటలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఇల్లంతకుంట,ప్రభాత వార్త

మసీదులో ముస్లింలకు రంజాన్ మాసం పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ సభ్యుడు వొగ్గు నర్సయ్య గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ రంజాన్ ముస్లీంలకు పవిత్ర మైన పండుగ అన్నారు. మండలములోని హిందూ, ముస్లింలు ఎంతో ఐక్యతతో, ప్రేమానురాగాలతో, ఆప్యాయంగా ఉంటారన్నారు.ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్ష ఎంతో నిష్టగా చేయడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో జామమసీదు అధ్యక్షుడు నయీం, అజీమ్, హసీఫ్ రజా,మునీర్, బాబా, ఫయిమ్, జావిద్, ముబీన్, తాజ్, ఇమ్రాన్, హబీబ్, అషు, సోహెల్, సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కోతకు వచ్చిన పంట పొలాలు మాత్రమే కోయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కోతకు వచ్చిన పంట పొలాలను మాత్రమే కోయాలని తహసిల్దార్ మారుతి రెడ్డి ఆదేశించారు. గురువారము రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్వెస్టర్ యజమానులు కోతకు వచ్చిన పంట పొలాలు మాత్రమే కోయాలన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా హార్వెస్టర్ యజమానులు రైతులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వము ఏర్పరిచిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, ఐకెపి ఎపిఎం సుదర్శన్ లతోపాటు ఏఈవోలు, ఏపీఎంలు, వివోలు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

## తెగులు సోకిన పంట పొలాలు పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో తెగులు సోకిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ గురువారం పరిశీలించారు. కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు సోకిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి నివారణకు సంబంధించిన క్రిమిసంహారక రసాయనాలు రైతులకు వివరించారు. కాండం తొలుచు, మెడ పురుగు తెగులుకు తీసుకోవలసిన రసాయనాలు వివరించి తెగుళ్ల బారి నుండి పంటలను కాపాడుకోవాలని రైతులకు సూచించారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

ప్రభాత వార్త వీర్నపల్లి



మండలంలోని బంజారు గ్రామంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షులు పర్లపల్లి దేవయ్య తో కలసి మండల యువజన విభాగం అధ్యక్షులు బొంగు తిరుపతి లబ్ధిదారులు తుడుం లతకు 37500 రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా తుడుం లత సి ఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అది శ్రీనివాస్, నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క శ్రీను, ఎస్సి సెల్ అధ్యక్షులు రవీందర్, సీనియర్ నాయకులు గుగులోతు లచ్చిరాం, జలందర్, రవి నాయక్, విష్ణు నాయక్, తులసీరాం, కన్నం దేవరాజు, చందు, మల్లయ్య తదితరులు ఉన్నారు

# యువత సమాజ సేవలో ముందుండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





యువత సమాజ సేవలో ముందుండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు చేపట్టిన యంగ్ ఓరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. సామాజిక ఆర్థిక కారణాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర తల్లిదండ్రులు పిల్లల చదువులపై అధికంగా శ్రద్ధ పెట్టలేక పోవచ్చని, ఈ కారణంగా విద్యార్థులు వెనుకంజలో ఉండకుండా సంబంధిత గ్రామాల యువత ముందుకు వచ్చి ఆ విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. బోస్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 8 నెలల నుంచి వాలంటీర్లుగా పనిచేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతి విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ ద్వారా విద్యాబోధన చేయడం కలెక్టర్ అభినందించారు. యంగ్ ఓరెటర్ అనే కార్యక్రమానికి ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లం మాట్లాడేందుకు వారికి ఇంగ్లీష్ స్కిల్ అభివృద్ధి చేసేందుకు వాలంటీర్లు కృషి చేయడం ప్రశంసనీయమని అన్నారు. వాలంటీర్ల శిక్షణలో ప్రాథమిక తరగతి విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రదర్శన కనబరిచారని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యువత వారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందించడానికి ముందు ఉంటామని కలెక్టర్ తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కొరకు మరింత ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఎంఓ డాక్టర్ పీఎం షేక్, యంగ్ ఒరెటర్ విద్యార్థిని విద్యార్థులు, బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వం బీసీలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన కొందరు యువకులు అందించిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయంలో అర్చకులు సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేషవస్త్రం తో పాటు చిత్రపటాన్ని ఆయనకు అందించారు. సాయంత్రం వేళలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొన్ని కులాలకు చెందిన వారు తమ కులాలపై అభ్యంతరాలు తెలియజేస్తున్నారని, ఇప్పటివరకు 10 జిల్లాల్లో ఫిదా కులాల నుండి అభ్యంతరాలు సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. వాటికి సంబంధించి నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. బీసీలకు కేటాయించే రిజర్వేషన్లను మొదటగా కిందిస్థాయి కులాలకు సంబంధించి వారిని అరువులుగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు నరేందర్, జయప్రకాష్, ప్రత్యేక అధికారి సతీష్, బీసీ జిల్లా సంక్షేమ అధికారిని సునీత, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బయోమైనింగ్ ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలి

**కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



స్వచ్ఛ్ సర్వేక్షన్ లో భాగంగా గురువారం నగరంలోని హౌసింగ్ బోర్డు, కోతిరాంపూర్ లలో మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పర్యటించారు. హౌజింగ్ బోర్డులోని నగరపాలక సంస్థ కు చెందిన రిసోర్స్ పార్కును సందర్శించి... నూతనంగా అభివృద్ధి చేస్తున్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్ తో పాటు స్థానికంగా ఉన్న డీఆర్ సీసీ సెంటర్, వర్మికంపోస్టు పిట్స్ ను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం కోతిరాంపూర్ నగరపాలక సంస్థ డంపు యార్డును సందర్శించి, తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న డీఆర్ సీసీ సెంటర్ తో పాటు బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్, నూతన కాంపోస్ట్ పిట్స్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డీఆర్ సీసీ సెంటర్ లో సెగ్రిగేషన్ ప్రక్రియను కొనసాగించి...తడి చెత్త వ్యర్థాలతో కాంపోస్ట్ ఎరువులు తయారు చేయాలని ఆదేశించారు. డంపు యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను నిరంతరంగా కొనసాగించి... డైలీ రిపోర్ట్ అందించాలన్నారు. ఏజెన్సీ కాంట్రాక్టర్ ను బయోమైనింగ్ జరుగుతున్న తీరు, సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని ఆదేశాలు జారీ చేశారు. హౌజింగ్ బోర్డులోని రిసోర్స్ పార్కులో గల కాంపోస్ట్ పిట్స్ లలో కూరగాయలు వ్యర్థాల ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేయాలని ఆదేశించారు. ఆర్ ఆర్ ఆర్ సెంటర్ పనులు పూర్తి చేసి... సెగ్రిగేషన్ ప్రాపర్ గా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వామీ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి,జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలపై సమావేశం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఏప్రిల్ నెలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని పలు ప్రజాసంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ వచ్చే నెల 5న బాబు జగ్జీవన్ రావ్ జయంతి, 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, ఉత్సవ కమిటీ సభ్యులు జయంతి ఉత్సవాలపై తమ సలహాలను, సూచనలను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని, ప్రజాసేవలో ఉన్నవారికి అవార్డులు ఇవ్వాలని పలువురు సంఘాల నేతలు అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సభ్యుల సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ అధికారి తిరుపతి నాయక్, ప్రజా సంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఘనపూర్ ఆసుపత్రి కి చెందిన వైద్య బృందం డా.సంధ్య ఆధ్వర్యంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న సేవలను మరియు ఆసుపత్రి పరిశుభ్రతను గురించి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందుతూ వస్తున్నదనీ ఈ సారి కూడా అదే స్థాయిలో మార్కులు వస్తాయని ఆశిస్తున్నామని ఆసుపత్రి పర్యవేక్షకులు డా. పెంచలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీందర్, డా. అనిల్, డా. చారి, డా. సుభాషిణి, నర్సింగ్ సూపెరిటెండెంట్లు శ్రీమతి అంజమ్మ, సుందరి, విజయ లక్ష్మి, సంజీత, బ్లోసమ్, ఝాన్సీ తదితర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి వివాహానికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

సుల్తానాబాద్ సభతవార్త:




మున్సిపల్ పరిధిలోని పూసాలలోని నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ 32 వేల రూపాలను ఆర్థిక సహాయంగా అందజేశారు. పద్మశాలి కుటుంబానికి చెందిన వెంగళ రమ తండ్రి వెంగళ రాజేశం 12 ఏళ్ల క్రితం అకాల మరణంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ పెళ్లి ఖర్చుల నిమిత్తం కొంత నగదును సేకరించి 2013 లో ఇద్దరి పేరుపై బ్యాంకులో సంయుక్త ఖాతాను తెరిచి నేటి రోజున మ్యాచురిటీ గడువు ముగియడంతో బ్యాంకు నుండి వచ్చిన 32 వేల నగదును క్లబ్ సభ్యుల సమక్షంలో వెంగళ రమకు అందజేశారు. ఈ సందర్భంగా వెంగళ రమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపింది. లయన్ వలస నీలయ్య, క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ కార్యదర్శి పిట్టల వెంకటేశం సభ్యులు తమన్నవేని సతీష్, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు, పల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై దృష్టి సారించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాత వార్త:

అధికారులు కరీంనగర్ నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్



ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారంకరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ తో పాటు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఈ సమావేశం జరిగింది. బడ్జెట్ ఆదాయ వ్యయాల అంచనా నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. ఆదాయ మార్గాలకు, ఖర్చు తగ్గింపునకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం వారీగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపు, ఖర్చు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ దుకాణ దారులు, వ్యాపారస్తులందరూ మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా తీసుకునేలా చూడాలన్నారు. నగరంలోని పలు జంక్షన్ల అభివృద్ధికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నగరంలో పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలు, హోర్డింగ్ ల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున దరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని, ఫీజు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నగరంలోని పలు హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఆహార నాణ్యత పాటించని ఆహార తయారీ కేంద్రాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్లు స్వరూపారాణి, ఖాదర్ మోహినుద్దీన్, సూపరింటెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు వేణు, బషీర్, ఈఈలు యాదగిరి, సంజయ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

### అక్షయ మహిళా డిగ్రీ కళాశాల ఫేర్వెల్ పార్టీ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





అక్షయ మహిళా డిగ్రీ కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుక సంబరాలు "ఆఖిరీ దస్తక్ 2025 సెలబ్రేషన్స్ ఆఫ్ డిపార్చర్" గురువారం అరేపల్లి రోడ్ లోని ఇ.యన్. గార్డెన్లో ఘనంగా జరిగాయి. కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కళాశాల చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది ఒక ఆయుధం దానిని వినియోగించుకోవాలని తెలిపారు. ఉన్నత విద్య కోసం ప్రణాళికలను రూపొందించుకోవాలని, వ్యక్తిత్వ వికాసన్ని అభివృద్ధి చేసుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని తెలపారు. ప్రతి సంవత్సరంలాగే చాలా మంది విద్యార్థులు ఎమెన్సి కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వారందరూ అన్ని అసమానతలను ఎదుర్కోగల సామర్థం కలిగి ఉన్నారిని నేను ఖచ్చితంగా నమ్ముతున్నాననీ అన్నారు. అన్ని రంగాల్లో రాణించాలని, వృత్తిపరమైన జీవితాలకు 100 శాతం న్యాయం చేస్తారని ఆశిస్తున్నాననీ చెప్పారు. తల్లిథండ్రులకు, దేశానికి సేవాచేయగల సామర్థం కలిగి ఉండాలని, విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేసినా కూడా మాతృదేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులను నమ్మకం, ధైర్యం, ఓర్పు, కృషి కచ్చితంగా మిమ్మల్ని ముందుకు నడిపిస్తాయని తెలిపారు. స్త్రీ శారీరకంగా అలంకరణలతో స్మార్ట్ ఉండడం కాదు, ఆమె తన కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపించడంలో స్మార్ట్ ఉండాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులతో, వివిధ రకాల పాటలతో విద్యార్థుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డిఆర్డీవోకు స్త్రీనిధిలో రాష్ట్ర స్థాయి అవార్డు

### అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



స్త్రీనిధి కార్యక్రమ అమలులో కరీంనగర్ డిఆర్డిఓకు రాష్ట్రస్థాయి మూడవ అవార్డు వచ్చింది. స్త్రీనిధి 12 వ సర్వసభ్య సమావేశం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియం, గచ్చిబౌలి, హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాష్ట్ర స్థాయి మూడవ స్థానం అవార్డు ప్రదానం చేశారు. స్త్రీనిధిలో గత ఆర్థిక సంవత్సరంలో 115 శాతం రుణ పంపిణీ, 90 శాతం రికవరీ చేసినందుకు గాను డిఆర్డీవోకు అవార్డు వచ్చింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా కరీంనగర్ జిల్లా అదనపు డిఆర్డీవో సునీత అవార్డు అందుకున్నారు. కరీంనగర్ డిఆర్డీవో అవార్డ్ అందుకోవడం పట్ల కలెక్టర్ పమేలా సత్పతి డిఆర్డిఓను, సిబ్బందిని అభినందించారు. పేద మహిళలకు స్త్రీనిధి ద్వారా మరిన్ని సేవలు అందించాలన్నారు. స్త్రీనిధి ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని అన్నారు. తద్వారా ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో శ్రీధర్,ఎపిడి సునీత, స్త్రీనిధి ఆర్ ఎం మధార్, మెప్మా పిడి వేణు మాధవ్ పాల్గొన్నారు.

# కళాకారులకు ఆర్థిక భరోసా అందించి ఆదుకోవాలి

### ఘనంగా ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున నాటక దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సంపత్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కుతాడి కొమురయ్య, ప్రచార కార్యదర్శి మల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగామండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను మంచి చెడులను వేషధారణతోని పద్య, గద్యాలతో కళ్ళకు కట్టినట్టు చూపుతూ ప్రజలను మంచి మార్గంలో జీవన మనుగడలో ముందు ఉంచడమే కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఈ కళాకారులను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకొని సహాయ సహకారాలు చేస్తూ వారికి కావలసిన మేకప్ సామాగ్రి, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టంను అందిస్తూ 50 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క కళాకారునికి 5000 రూపాయల పింఛన్ ను మంజూరు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో కమిటీ హాల్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతు తద్వారా కళాకారులు మరెన్నో సంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ మంచి సమాజ మనగడకై ముందుంటారని వారు తెలిపారు.

# హాస్టల్ లో నాణ్యమైన ఆహారం అందించాలి

### అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. కరీంనగర్ రామ్ నగర్ లోని ప్రభుత్వ గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని అడిషనల్ కలెక్టర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని, విద్యార్థుల వసతి గదులను తనిఖీ చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పోస్ట్ మెట్రిక్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. టీనేజి దశలో చెడు వ్యసనాలకు గురికాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. భోజనం రుచి, నాణ్యతను గురించి



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ హాస్టల్ ను పక్కా భవనంలోకి మార్చాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భనలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ జనార్ధన్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్

మానకొండూర్, ప్రభాతవార్త :

అర్హులందరికీ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ కోరారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంగం ఆధ్వర్యంలో మానకొండూర్ తాసిల్దార్ రాజేశ్వరి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, మహిళలకు రూ.2500, గ్యాస్ 500,గ్రామీణ ఉపాధి కార్మికులకు రూ.12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారని తాసిల్దార్ కు వినతి పత్రంలో కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు,రవీందర్ ,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్లో తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డివిజన్‌కు చెందిన ప్రజలు ఈ వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు పలు రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో అంగన్ వాడిలు భాగం కావాలి

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత పెరగడానికి రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం విజయవంతం కావడానికి అంగన్ వాడిలు సహకరించి, అందులో భాగం కావాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంగన్ వాడి టీచర్లకు చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాల్లో కానీ ఇంట్లో గానీ ప్రతిరోజు చెత్త వస్తుందని, దానిని తడి, పొడి చెత్తగా వేరు చేయాలని అన్నారు. తడి చెత్త ప్రతి రోజు మున్సిపల్ కార్మికులు వాహనాల్లో తీసుకొని వెళ్తారని అన్నారు. పొడి చెత్త మాత్రం 15 రోజులకు ఒకసారి కలెక్టింగ్ పాయింట్ల వద్ద ఇవ్వాలని అన్నారు. మొదటి శనివారం, మూడవ శనివారం పొడి చెత్త సేకరణ జరుగుతుందని, ఎక్కువ చెత్తను అందించిన వారికి



బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంగన్ వాడి టీచర్లు తమ కేంద్రాలలో ఉండే చెత్తను ఇవ్వడమే కాకుండా వారి వద్దకు వచ్చే తల్లిదండ్రులకు చెత్తపై అవగాహన కల్పించాలని, తద్వారా పరిశుభ్రత పెరిగే విధంగా, వ్యాధులు రాకుండా ఉండే విధంగా తోడ్పడిన వారు అవుతారని అన్నారు. అనంతరం సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ కు అంగన్ వాడి టీచర్లు తమ వంతు బాధ్యతగా ప్రజలను చైతన్య పరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ పద్మ, అంగన్ వాడి టీచర్లు జ్యోతి రాణి, పద్మ, సులోచన, జయ, అరుణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సమ్మిళిత దేశంగా భారత్ ను ఆవిష్కరించడమే వికసిత్ భారత్ ఉద్దేశం

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):

సర్వశక్తి సంపూర్ణ సమ్మిళిత దేశంగా భారత్ ను ఆవిష్కరించడమే వికసిత్ భారత్ ప్రధాన ఉద్దేశం అని, సాంప్రదాయ విద్యా మూలాలతో దేశం స్వయం సమ్మిళిత అభివృద్ధి చెందుతుందని సాహితీవేత్త విశ్వశ్రీ డాక్టర్ వసంత కుమార్ వాసలి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో వికసిత్ భారత్ 2047, విద్యా విధానం, భారతీయ జ్ఞానపరంపర ఏకీకరణ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతిభ, వివేకము, విచక్షణ, ఇతరులను గెలిపించడంలోనే సంతృప్తి జీవనం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు, విద్యాసంస్థలు ఎంటర్ ప్రెనూరల్ విద్యను ప్రోత్సహించినప్పుడే ఇది సాధ్యమవుతుందని సూచించారు. ఇందు కోసం ఇలాంటి సదస్సుల్లో అర్థవంతమైన చర్చలు, విధానాల రూపకల్పనకు కావలసిన సాహిత్యాన్ని, సమాజానికి, పాలకులకు దిశా, నిర్దేశం చేయాలని అన్నారు. అనంతరం ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన విద్యా విధానంలో పేర్కొనబడిన ప్రముఖ ఆవిష్కరణలు, నేటి సమాజంలో వాటి ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సంచికను, మా సామాజిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో, మాదక ద్రవ్యాల నియంత్రణ ధ్యేయంగా సంకలనం చేసిన దేగ కన్ను అనే కథా సంపుటిలను ఆవిష్కరించారు. ఈ కథల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సదస్సులో వెస్టన్ కేఫ్ విశ్వవిద్యాలయం సౌతాఫ్రికా, ప్రొఫెసర్ సింగమాని నైకర్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నాగరాజులు ఆన్ లైన్ ద్వారా ఉపన్యసించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి సదస్సుకు హాజరైన పరిశోధకులు, అధ్యాపకులు, పరిశోధన పత్రాలను సమర్పించి చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సదస్సులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ కృష్ణమాచార్యులు, గాజోజు నాగభూషణం, వఝ్ఝల రవికాంత్ శర్మ, అంబాల జనార్ధన్, కళాశాల అధ్యాపకులు లింగారెడ్డి, మైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రేణుక, రూఫ్సీ రాణి, స్వరూప రాణి, సుమలత, రమ, స్వప్న, పల్లవి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈద్గా, ఖబ్రస్థాన్ లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, ఖబ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి ఖబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుద్య కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, ఖబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు, ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసిఎం హస్పటల్ లో ప్రతి బుధవారం ఉచిత కంటి పరీక్షల ఓపి

బోయినిపల్లి, (ప్రభాత వార్త):

బోయినిపల్లి మండలం కొదురుపాక బిసిఎం కంటి దవాఖానాలో ఏప్రిల్, మే నెలల్లో ప్రతి బుధవారం కంటి పరీక్షలు (ఓపి) చూడబడునని బిసిఎం కంటి దవాఖానా వ్యవస్థాపకులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. వైరాగ్యం రాజలింగం – రీట బహదూర్ షా దంపతులు గురువారం ఒక ప్రకటలో తెలిపారు. బిసిఎం కంటి దవాఖానాలో ప్రతి బుధవారం గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. కానీ ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉచిత కంటి వైద్య శిబిరాలు బుధవారం నిర్వహించడం లేదని తెలిపారు. అందుకుగాను ప్రతి బుధవారం కంటి సమస్యలు ఉన్న వారు బిసిఎం కంటి దవాఖానాకు రావాలని వారు కోరారు. డ్యూటి డాక్టర్ బిల్ల అనూష రెడ్డి, సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

## ముఖ్యమంత్రి మాటలతో ప్రజలు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు


-- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో ప్రజలు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి అన్నారు. ఆయన గురువారం జమ్మికుంటలో మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అప్పుల పాలైయిందని, రాష్ట్ర అభివృద్ధికి అప్పులు ఇచ్చేవారు ఎవరు ముందుకు రావడం లేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటన చేసినప్పటి నుండి రాష్ట్ర ప్రజల మనోధైర్యం రోజు రోజుకు దెబ్బతింటుంది అనే విషయాన్ని ముఖ్యమంత్రి మర్చిపోయినట్టు ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల విధి విధేయత కలిగి ఉంటానని, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అంతర్గత విషయాలను బయలుపరచనని, ప్రజలు ఆత్మస్థైర్యం కోల్పోయేలా బహిరంగంగా ఆర్థిక విషయాలను బయట పెట్టడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీకి చెందిన దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు ఆర్థిక సంక్షోభాల నుండి ఈ దేశాన్ని తన ఆర్థిక సంస్కరణల ద్వారా గట్టెక్కించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అవసరమైతే దేశంలోని ప్రముఖ ఆర్థిక నిపుణుల సలహాలు, సూచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని, రాష్ట్రంలోని ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించాలని, ఉద్యోగుల జీతభత్యాలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఎప్పటికప్పుడు అందించి రాష్ట్రాన్ని సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్లాలని వాసు వద్దూరి ముఖ్యమంత్రిని కోరారు.

హుజూరాబాద్ వార్త



# రాజ్యాంగ విలువలను బిజెపి కాలరాస్తుంది

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):



ఏ రాజ్యాంగంతో బిజెపి పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చారో, ఆ రాజ్యాంగాన్ని బిజెపి నాయకులు అవమానపరుస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హుజురాబాద్ పట్టణ, మండల జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ సన్నాహక సమావేశానికి కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి తో పాటు ప్రణవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు వచ్చే నెల ఏప్రిల్ రెండు నుండి రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పాదయాత్రను నిర్వహించబోతున్నామని, దీంట్లో భాగంగా ప్రతి కార్యకర్త గడప, గడపకు బిజెపి చేస్తున్న అరాచకాలను తీసుకువెళ్లాలని కోరారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అవమనపరిచారని, దానికి వెంటనే క్షమాపణ చెప్పాలని, అనంతరం ఆయన్ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడడం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, మాజీ సర్పంచులు కేతిరి రాజిరెడ్డి, గూడూరి స్వామిరెడ్డి, హుజురాబాద్ హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, నాయకులు ఎర్ర రవీందర్, పిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మండల అధ్యక్షుడు, హనుమాన్ దేవస్థాన డైరెక్టర్లు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళా సంఘ నాయకురాలు, సోషల్ మీడియా ఇంచార్జిలు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించాలి

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):



ఎండల తీవ్రత దృష్ట్యా పంటలు ఎండి పోతున్న రైతులకు మరో మూడు వారాల పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, ఇందుకు నీటిపారుదల అధికారులు కెనాల్ వెంబడి నిరంతర పర్యవేక్షణ చేయాలని రైతు, ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు. మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని కాకతీయ కాలువ పరిధిలోని డిబిఎం – 4 నుండి డిబిఎం – 9 ఉప కాలువల వెంట గురువారం రైతులతో కలిసి పోలాడి రామారావు పర్యటించి రైతుల పొలాలను పరిశీలించారు. కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో చాలా మంది రైతుల పొలాలకు నీళ్ళు అందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్మికుంట వరకు గల చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్ళు సరిగా అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారని తన పరిశీలనలో తేలిందని, అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రామారావు డిమాండ్ చేశారు. మరో 3 వారాల పాటు రైతాంగానికి నీళ్ళు అందించి చివరి ఆయకట్టు రైతులు పంటలను కాపాడాలని పోలాడి రామారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మత సామరస్యానికి సోదరభావానికి ప్రతీక రంజాన్

### ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మత సామరస్యానికి సోదర భావానికి ఇఫ్తార్ విందు ప్రతీకా అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం రోజున ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో అధికారిక ఇఫ్తార్ విందు నిర్వహించారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా హైదరాబాద్‌లో ఉన్నందున ఎమ్మెల్యే శ్రీ చింత కుంట విజయరమణరావు ఇట్టి కార్యక్ర మానికి హాజరు కాలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో మొదటి నుండి అన్ని వర్గాల ప్రజలు సమైక్యత, సోదర భావంతో ఉంటూ ఎప్పుడు ఏ చిన్న విభేదాలు లేకుండా పండుగలను జరుపుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో మరియు మండలంలో మసీదుల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీష్, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ యాప్స్‌లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోవద్దు

### సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకట రమణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సులభంగా డబ్బు వస్తుందని నమ్మి ఆన్‌లైన్ యాప్స్‌లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోవద్దని, సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకట రమణ ఒక ప్రకటనలో సూచించారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో గోదావరిఖనికి చెందిన ఓ వ్యక్తి మోసగాళ్ల చేతిలో చిక్కుకొని 57,13,332 రూపాయలు మోసపోయినట్లు నవంబర్ 01, 2024న ఫిర్యాదు చేయగా, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు మహారాష్ట్రకు చెందిన శుభం నవనాథ్ పెల్కెను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి, సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. శుభం నవనాథ్ పెల్కే జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో టెలిగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తికి ఇతడి పేరు మీద అకౌంట్ ఓపెన్ చేసి అకౌంట్ పాస్ బుక్, ఎటిఎం అతనికి ఇచ్చి అకౌంట్ ఇచ్చినందుకు గాను నెలకు 5000 రూపాయలు కమిషన్ తీసుకుంటూ ఇలా వచ్చిన డబ్బులను అతని అవసరాలకు జల్సాలకు వాడుకుంటున్నాడని తెలిపారు. ప్రజలు ఎవరూ కూడా ఆన్‌లైన్ గేమ్స్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్‌లను నమ్మి మోసపోకూడదని సూచించారు.

## సింగరేణి సిఅండ్ఎండికి సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా నాలుగు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. సింగరేణిలో కూడా మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్ 365/22ను మిగతా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ల మాదిరిగా గుర్తింపు ఇవ్వాలని, మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి వ్యాప్తంగా మాదిగ ఉద్యోగులకు కార్యక్రమాల సమీక్ష కొరకు కంపెనీ గృహ సదుపాయాన్ని సమకూర్చాలని, సింగరేణిలో మిగతా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లకు ఏ విధమైన రాజ్యాంగపరమైన గౌరవాన్ని సమకూరుస్తున్నారో మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ కూడా కల్పించాలని, సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ ఆమోదం మేరకు మాదిగ ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్ మిగతా మౌళిక సూత్రాల పరిశీలన నిమిత్తం ఎస్సీ మాదిగ చీఫ్ లైజెన్ ఆఫీసర్‌ను నియమించాలని, అదేవిధంగా మిగతా సింగరేణి క్షేత్రస్థాయిలో అన్ని ఏరియాలకు అధికారులను నియమిస్తూ సింగరేణి యజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించిన 9 శాతం మాదిగ ఉద్యోగుల ఉప సంఘాలకు అభివృద్ధి, ఉద్యోగ మౌలిక సూత్రాలకు అనుగుణంగా మాదిగ ఉద్యోగుల రిప్రెజెంటేషన్ పరిశీలించి, ఆమోదించాలని ఈ వినతి పత్రం ద్వారా కోరారు. వీటికి సింగరేణి సిఅండ్ఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కురి రాజేశ్వరరావు, అధ్యక్షులు బొంకూరి మోహన్ మాదిగ, అధికారులు గద్దం శ్రావణ్ కుమార్, కేంద్ర కమిటీ నాయకులు ఎంఎం కృష్ణ, అడకారపు చంద్రమౌళి, తదితరులున్నారు.

## అంబేద్కర్ కాలనీలో

# ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో గురువారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో భారీ ర్యాలీగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు. నైవేద్యం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలలో పాల్గొన్నారు. పోచమ్మ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో.గాలిపెల్లి రాజమల్లు , కల్లెపల్లి శంకర్, దేవేందర్, చంద్రయ్య, శంకర్, నంబయ్య, ఓదెలు, శంకర్, రాజేందర్, దుర్గ స్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, అనిల్, రవి, మహేందర్, దేవేందర్, సునీల్, రవి, అంజయ్య, మల్లయ్య, తోపాటు గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వైభవంగా పోచమ్మ బోనాలు

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలోని ఎస్సీ కులస్తులు ముప్పిరి తోట గ్రామంలోని కుమ్మరి కులస్తులు గురువారం వైభవంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు ముందు పోచమ్మ బోనాలు నిర్వహించడం ఆనవాయితీ మహిళలు బోనాలను నెత్తిమీద పెట్టుకుని డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో పురవీధుల నుండి ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి పసుపు కుంకుమ లతో అభిషేకం చేసి నైవేద్యం సమర్పించి మా పిల్లాపాపలను పాడిపంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కుల్ని చెల్లించుకున్నారు ఈ బోనాల కార్యక్రమంలో మహిళలు కులస్తులు పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త

## బిసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, స్టడీ సర్టిఫికేట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ సమూహా ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బిసి యువత వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి పేర్కొన్నారు.

## ప్రశంసా పత్రము అందుకున్న బండారి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి కలెక్టరేట్లో జరిగిన బోస్ ఫెలోషిప్ ముగింపు కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ అభినందన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శ్రీవాణి డిగ్రీ కళాశాలకు చెందిన తమ్మిశెట్టి రమాదేవి , నోముల భావన, విద్యార్థులు గత తొమ్మిది నెలలుగా వారి స్వగ్రామం పెగడపల్లి, కట్నపల్లి లో ప్రతి శని,ఆదివారాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బేసిక్ నేర్పించే తరగతులు నిర్వహించగా బోస్ ఫెలోషిప్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. విద్యార్థులను ప్రోత్సహించిన శ్రీవాణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ పెద్దపల్లి డిఇఓ మాధవి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోస్ ఫెలోషిప్ ప్రతినిధులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన నిరసన దీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇజ్రాయిల్‌ను వంపాపేట్ వద్ద దుండగులు దాడి చేసి, కత్తితో పొడిచి హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, సంజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, శ్రీనివాస్, మనోహర్, జూపాక వెంకటేశ్వర్లు, ఉమర్ తదితరులున్నారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్

**గంగాధర..ప్రభాతవార్త** గంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. గురువారం గంగాధర లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమంలో ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ, ఎస్టి, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్



రెడ్డి, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చు శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి, ముద్దం నగేష్, ఆనంద్, సాయి గౌడ్, రాజేశం, మ్యాక వినోద్, కరిం, మంత్రి మహేందర్ ,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు






**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి దైవదర్శనం నిమిత్తం వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డుపై టాటా ఏస్ వాహనంలో వెళ్తుండగా ప్రమాదానికి గురైన సంఘటన గురువారం చోటుచేసుకుంది, ఈ సంఘటనలో వారు వెళుతున్న వాహనం కిందనే పడి ఒక ఒకరుమృతి చెందగా, మరొకరూ తీవ్ర గాయాల పాలైనారు, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన శివరాత్రి లింగయ్య తన బంధువులతో కలిసి టాటా ఏస్ ట్రాలీ వాహనం లో కొండగట్టుకు బయలుదేరి దర్శనం అనంతరం తిరిగి ఘాట్ రోడ్డు దిగుతుండగా, వాహనాన్ని డ్రైవర్ విజయ్ అజాగ్రత్తగా నడిపి స్పీడ్ బ్రేకర్ వద్ద సడన్ బ్రేక్ వేయడం వల్ల ట్రాలీ వాహనం టాప్ పై ఉన్న ఇద్దరు భక్తులు ఎగిరి కింద పడడంతో అదే వాహనం వారిపై వెళ్ళింది , ఈ ప్రమాదంలో ప్రేమ్ చంద్, సాయి లు తలకు బలంగా దెబ్బ తగలగా, శివరాత్రి లింగయ్య వెంటనే వారిద్దరిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, కాగా తీవ్రంగా గాయపడ్డ లింగయ్య కుమారుడు శివరాత్రి సాయి కృష్ణ చికిత్స పొందుతు మృతి చెందాడు, మరో వ్యక్తి ప్రేమ్ చంద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, కాగా ఇతని పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలిసింది, కాగా సంఘటనపైశివరాత్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు,

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు కమిషన్ సభ్యులు జయ ప్రకాష్, సురేందర్ , బాల లక్ష్మి లు దర్శించుకున్నారు, ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికి అనంతరం శ్రీ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు,, కార్య క్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, మల్యాల తహసీల్దార్ మునీందర్, అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తోపాటు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు

## కొండగట్టు వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కు ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు రావడంతో పాటు, కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గం లో వాహనాల రద్దీ కూడా విపరీతంగా ఉండడం వల్ల ప్రమాదాల నివారణకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం మల్యాల పోలీసులు రోడ్డుపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు, ఈ మేరకు కొండగట్టు దిగువ స్టేజి వద్ద రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడంతోపాటు, బస్టాండ్ చౌరస్తా వద్ద వాహనాల స్పీడు నిరోధించి ప్రమాదాల నివారణకు గాను రోడ్డు రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో మల్యాల సీఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు

## తుడి లచ్చన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గంగాధర.. ప్రభాతవార్త** గంగాధర మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామంలో చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్న ఆధ్వర్యంలో సూర్య నర్సింగ్ హోమ్ సౌజన్యంతో గురువారం రోజున మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని తుడి లచ్చన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూర్య నర్సింగ్ హోమ్ యాజమాన్యం డాక్టర్స్ బృందం గ్రామంలోని ప్రజలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

మల్యాల, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను ఈనెల 29 జిల్లా ఉపాధి కల్పనాది కారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు, ఇందులో అపోలో హోమ్ కేర్ లో (70) ప్రజ్ఞ గోబల్ స్కూల్లో డాటా ఆపరేటర్ రిసెప్షన్ లిస్ట్ (2)ఖాళీల భర్తీకి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ ,యువకులకు ఉద్యోగాల నియామకానికై ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆయా ఉద్యోగాలకు అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ, డీఎస్సీ నర్సింగ్, ఏ ఎన్ ఎం, తో పాటు ఎంపీ డబ్ల్యూహెచ్ అర్హత కలిగి ఉండాలని, ఎంపికయిన అభ్యర్థులు హైదరాబాద్, జగిత్యాలలో పనిచేయాల్సి ఉంటుందన్నారు, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 29న ఉదయం 10,30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళా కు నేరుగా తమ ధ్రువీకరణ పత్రాలతో జిల్లా కలెక్టర్ లోని రెండవ అంతస్తు లోగల 218 నంబర్ గల జిల్లా ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు,

## ఎడ్ల రవి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

గంగాధర.. ప్రభాతవార్త



గంగాధర ప్రీమియర్ లీగ్ సీజన్ ఫైవ్ ఎడ్ల రవి స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎడ్ల అనిల్. అనూస్ గురువారం రోజున విక్రమ్ వైల్డ్ వార్ మరియు ఏకేం వారియర్స్ హోరాహోరీ జరిగిన మ్యాచ్లో విక్రమ్ వైల్డ్ వర్డ్స్ గెలుపొందారు. గంగాధర్లో పది రోజులపాటు జరిగే క్రికెట్ పోటీల్లో ప్రారంభం కాగా ఈ టోర్నమెంట్ లో 9 టీంలు పాల్గొంటున్నాయి. దీంట్లో గెలుపొందిన టీం కి 20,000 వేల రూపాయలు. రెండో బహుమతి 10000. మూడో బహుమతి 5000. నాలుగో బహుమతి 5000 రూపాయలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి. బాచి. ఠాగూర్. రాజు. విక్రమ్. హరీష్. ప్రవీణ్. తిరుపతి. మహేష్. సాయి. బిట్టు. హర్ష రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన సన్‌షైన్ విద్యార్థులు

చండూరు,27మార్చి,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర స్థాయి యునైటెడ్ నల్లగొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపి యన్‌షిప్ పోటీలలో చండూరు మున్సిపాలిటీలోగల సన్‌షైన్ పాఠశాలకు చెందిన విద్యార్థి దాచేపల్లి వెంకటసాయి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం గెలుపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అభినందిస్తూ, సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో సైతం అగ్రస్థానంలో రాణిస్తారనడానికి గతంలో జరిగిన తైక్వాండో పోటీలలో మూడుసార్లు బంగారుపతకం, రెండుసార్లు కాంస్యపతకం సాధించిన వెంకటసాయి పట్టుదలే నిదర్శనమన్నారు. ఈ పోటీలలలో తెలంగాణ రాష్ట్రంనుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నప్పటికీ క్రమశిక్షణ, చురుకుదనం, క్రీడా స్ఫూర్తిని ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన సన్‌షైన్ విద్యార్థులను బహుమతులు వరించాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగిఉండటంద్వారా ఉన్నత లక్ష్యాలను చేరు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ప్రవీణ్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేందుకు నిధులు కేటాయించాలి

**- అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో తహశీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం అవసరమని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, అంతేగాకుండా మహిళా భద్రతను పెంపొందించేందుకు వేములవాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేయడం అత్యవసరమని అన్నారు. అలాగే వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజక వర్గంలో రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు చేపట్టాలని, మోహన్ రావుపేట నుంచి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తంగ్డియాల నుంచి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైనా రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## రాజన్న ఆలయంలో ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 6 వరకు శ్రీరామనవమి ఉత్సవాలు

**- 6న రాములోరి కల్యాణం**
**- ఉత్సవాలకు ముస్తాబవుతున్న రాజన్న ఆలయం**

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30 నుంచి 6వ తేదీ వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉగాది నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు కొనసాగుతాయి. ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు, జోగినులు తరలివస్తారు. రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు రాజన్న ఆలయం రంగు రంగుల దీపాల కాంతులతో ముస్తాబవుతోంది.

**ఉత్సవాలకు రాజన్న ఆలయంలో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు**

శ్రీ సీతారామ చంద్రస్వామి ఉత్సవాలకు తొమ్మిది రోజుల పాటు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉగాది రోజున ఆలయంలో ఉదయం 8గంటలకు స్వస్తి పుణ్య వచనం, ఋత్విగ్వరణం, గర్భాలయంలో స్వామివారికి పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటలకు పంచాంగ పూజ చేస్తారు. సాయంత్రం 4.30 గంతలకు ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో ఆలయ స్థానాచార్యుల నేతృత్వంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8గంటలకు పట్టణ పురవీధుల గుండా స్వామివారి పెద్ద సేవ జరుపుతారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజూ శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి వసంత నవరాత్రి



ఉత్సవాలు, సాయంత్రం పరివార దేవతలకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఏప్రిల్ 4వ తేదీ నుంచి 6 వరకు మూడు రోజులు భక్తోత్సవం, హవనం గావిస్తారు. 6న శ్రీ రాములోరి కల్యాణ, ఉదయం 11.59 గంటలలకు అభిజిత్ లగ్నం సుముహూర్తం దివ్య కల్యాణోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం రథోత్సవం, డోలోత్సవం, వసంతోత్సవం గావిస్తారు. పూర్ణాహుతితో కల్యాణ ఉత్సవాలు ముగుస్తాయి.

# సన్నాహక సమావేశం



వేములవాడ, ప్రభాతవార్త:

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు గురువారం వేములవాడ పట్టణంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి ఎండి.అవేజ్, పట్టణ కో ఆర్డినేటర్ చంద్రకళ, అర్బన్ కో ఆర్డినేటర్ దొబ్బేటి నర్సయ్య పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈ నెల 29న నిర్వహించనున్న పాదయాత్ర కోసం వేములవాడ పట్టణంలో అన్ని వార్డులను కలుపుకొని రోడ్డు మ్యాప్‌ను తయారు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వైఫల్యం ఎండకడుతూ ప్రజలకు వివరించాలని సూచించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి పరిరక్షించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ, అర్బన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య, సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు వస్తారు కృష్ణ, విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు గౌడ్, తోట రాజు, పీర్ మహమ్మద్, తూం మధు, స్వామి, ఎర్రం ఆగయ్య, నాగుల రాము, అన్నారం శ్రీనివాస్, సల్మాన్ రెడ్డి, కొండా శేఖర్, అంబాటి చందు, అరుణ్ తేజా చారి, ఈన్నారం సాగర్, దూలం భూమేష్, గుర్రం తిరుపతి, లింగంపల్లి కిరణ్, అక్కనపల్లి నరేష్, కుతడి రాజేష్ తదితరులున్నారు.

## కుర్మ,గొల్ల వేరువేరు కులాలు

చందుర్తి 27 ప్రభాతవార్త:



సాధారణ వాడుక భాషలో కురుమ,గొల్ల అనే పదం వాడతారు దీనివల్ల కురుమలు, గొల్లలు వేరువేరు కాదని ఒకే కులానికి చెందినవారని చాలామంది భావిస్తుంటారు. కానీ కురుమ కులం వేరు గొల్ల కులం వేరు. కురుమ కులస్తులు బి సి (బి ) కాగా గొల్లలు బి సి (డి ) కేటగిరి కిందకి వస్తారని. అయితే ప్రభుత్వ రికార్డుల్లో బిసి బి, బి సి డి లుగా ఉన్నా నిత్య జీవితంలో మాత్రం కురుమ గొల్లలు ఒకరే అనే భావన ఉంది. దీనివల్ల కురుమ కులస్తులకు అన్యాయం జరుగు తుందని, ఈ రెండు కులాలను ఒకే కులంగా భావించడం వల్ల గొల్లలకే ఎక్కువ మేలు జరుగుతుందని కురుమలను పూర్తిగా విస్మరిస్తున్నారని దీనివల్ల కురుమ కులస్తులు సామాజిక, ఆర్థిక , రాజకీయ రంగాల్లో వెనుకబడుతున్నారని గ్రహించిన కురుమ సంఘ నాయకులు, కురుమలు గొల్లలు ఒకటి కాదని రెండు వేరువేరు కులాలని చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ అన్నారు, కురుమ సం ఘం నాయకులు మ్యాకల కొమురయ్య, ఏనుగుల కృష్ణ, ఏనుగుల శ్రీనివాస్, మ్యాకల పరుశరాములు, బోడపట్ల కుంటయ్య, ఏనుగుల పరుశరాములు, వర్షిత్ లు చందుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, కురుమ కులస్తులు గొల్లలు( యాదవులు) ఒకటి కాదని, రెండు కులాలను వేరువేరుగా పరిగణించాలని అన్నారు. సాధారణ వాడుక భాషలో కురుమ గొల్లలు అనే పదం వాడినా, ఇవి రెండు ఒకే కులం కాదని బీసీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేరువేరు కులాల మాదిరిగానే గుల్ల కురుమలు కూడా వేరు వేరు అని, ఒకటి కాదని అన్నారు.

# వేములవాడ వార్త

## వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త.



తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు కరువు

‘తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు కరువు’ అనే శీర్షికన ఈ నెల 20న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు లేకపోవడంతో




బయట నుంచి చూసిన వారికి అది ఏ కార్యాలయమో అసలు ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో వార్త దినపత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. దీంతో కార్యాలయానికి తహశీల్దార్ కార్యాలయం అని అధికారులు వాల్ రైటింగ్ చేయించారు. సమస్య పరిష్కరించినందుకు ప్రజలు వార్త జాతీయ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్మీకి కొండాపూర్ యువకుడు ఎంపిక

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పోచవేణి ఎల్లయ జ్యోతి దంపతుల కుమారుడు పోశవేణి అభినయ్ ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యాడు. పోచవేణి ఎల్లయ్య జ్యోతిలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అభినయ్ హైదరాబాద్‌లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతూ ఇండియన్ ఆర్మీకి దరఖాస్తు చేసుకొని ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అభినయ్ ఆర్మీలో ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ పోచవేణి ఎల్లయ జ్యోతి దంపతులను, అభినయ్‌ను అభినందించారు.

## ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం ఇప్పించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మల్కపేట చెరువులో పూర్తిగా మునిగిపోయిన తమ పట్టా, లావణి పట్టా భూములకు ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బాధితులు విజ్ఞప్తి చేస్తూ అధికారులకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని ఊర చెరువులోనికాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీని కుడి కాలువ ద్వారా చెరువులో మొత్తం నీటితో నింపుతున్నారని, దీంతో అందులో ఉన్న తమ పంట పొలాలు, పట్టా భూములు, లావణి పట్టా 45 ఎకరాల భూములు నీట మునిగాయని తెలిపారు. గత 5 సంవత్సరాల నుంచి నీటితో నింపుతున్న కారణంగా తమకు పంటలు పండించుకోవడానికి ఎలాంటి మార్గం లేదని, దీంతో తాము నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారుల ద్వారా మోకాపై సర్వే చేయించి, న్యాయం చేయాలని విజ ఒప్తి చేశారు. వినతి అందజేసిన వారిలో వై.ఆనందం, ఇ.శంకర్ తదితరులున్నారు.



# జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్‌ను జయప్రదం చేయండి

**- ముత్తారంలో సన్నాహక సమావేశం**

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, మంథని నియోజక వర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. ముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారని, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, సింగల్ విండో చైర్మన్ యాదగిరి రావు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, నాయకులు కోల విజయ్ గౌడ్, తూటి రఫీ, బక్కతట్ల కుమార్ యాదవ్, దుండె రాజేందర్, గోవిందుల ఆనంద్, బుచ్చం రావు, ప్రభాకర్ తదితరులున్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

మంథని ప్రభాతవార్త:



ప్రముఖ సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల కోసం తమ జీవితాన్ని ధారపోసిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న అవార్డును వెంటనే ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ,మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు గ్రహీత పంత కానీ శ్రీనివాస్ నేత గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీలో మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించి నందుకు మహారాష్ట్ర అసెంబ్లీకి ధన్యవాదాలు అలాగే కేంద్ర ప్రభుత్వంలో భాగ స్వామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా కేంద్ర ప్రభుత్వానికి జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. అలాగే భారత దేశంలోని అన్ని భాషల్లోని పాఠ్యాంశాలలో మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను అన్ని భాషల్లోని పాఠ్యాంశాలు చేర్చి దేశంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థికి వారు దేశం కోసం సమాజ సేవ కోసం ఆటంకం కాకూడదని పిల్లలని కూడా కనకుండా సమ సమాజ స్థాపన కోసం స్త్రీలను విద్యావంతులను చేయడానికి వారు చేసిన కృషిని తెలియజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ఓడేడును సందర్శించిన డిపిఓ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామాన్ని మంథని డిపిఓ కె.సతీష్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, ఎస్‌డబ్ల్యూఎం షెడ్‌లో సెగ్రిగేషన్ ప్రక్రియ జరిపి వర్మీ కంపోస్టు తయారు చేయాలని, ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్‌ను అమ్మి రుక్కంను పంచాయతీ ఖాతాలో జమా చేయాలని సూచించారు. ఈ నెల 30 వరకు 100శాతం ఇంటి పన్నుల వసూలు పూర్తి చేయాలని, మొదటి ప్రాధాన్యతగా ఐఆర్ఎస్ దరఖాస్తుదారులను ఇంటికి వెళ్లి సంప్రదించి, రెగ్యూలర్ చేసుకునేటట్లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామంలో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఓదెల మల్లన్న హుండి ఆదాయం రూ.33,59 ,130

ఓదెల ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన యొక్క హుండీ లెక్కింపు జరపగా రూపాయలు 33,59,130/ వచ్చినవి మరియు 40 గ్రాముల 900 మిల్లి గ్రాములు మిశ్రమ బంగారం 7 కిలోల 200 గ్రాములు మిశ్రమ వెండి వచ్చినవి అని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి సదయ్య పర్యవేక్షణాధికారి కె. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార స్వామి అర్చకులు, బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది మరియు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

## ముందస్తుగా మాజీ సర్పంచుల అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:



సర్పంచులు చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలో గురువారం ముందస్తుగా మాజీ సర్పంచులను ఉదయం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. సర్పంచులకు ఇచ్చే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ముందస్తు అరెస్టు చేయడం అన్యాయం చేస్తున్నారు. సర్పంచులు చేసిన క్రీడ ప్రాంగణం, బృహత్తర పల్లె ప్రకృతి వనం,గ్రామపంచాయతీ నూతన భవనాలు,పల్లె దవఖానలు,కరెంటు స్తంభాలు,వైరింగ్,ఎస్ డి ఎఫ్,సి ఆర్ ఆర్ సి సి రోడ్లు చేసిన బిల్లులు రావాలని మాజీ సర్పంచులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ బిల్లులు చెల్లించాలని హృదయపూర్వక డిమాండ్ చేశారు.అరెస్టు చేసిన వారిలో అబ్బాపూర్ మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం,నాయకులు కంకణాల జ్యోతిబసు తదితరులు ఉన్నారు.

## కందుల వెంకటయ్యకు ఘన నివాళులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ పరిధిలోని కందులపల్లి సినియర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కందుల సదాశివు, కందుల శ్రీనివాస్ ల తండ్రి కందుల వెంకటయ్య మృతి చెందగా మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిడి చిత్ర పటానికి పువ్వుల మాల వేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ములా ప్రేమ్ సాగర్ రెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పోత్కపాలి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ పుప్పాల శంకర్, కనగర్తి మాజీ ఎంపీటీసీ చొప్పరి సరమ్మ రాజయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోట సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే దేవేందర్, మాజీ ఎంపీటీసీలు నిర్ల శ్రీనివాస్, హనుమంతరావు, నాయకులు పరిపాటి రమణారెడ్డి, దొడ్ల బాపురావు, కందుల అశోక్, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, తిరుపతి, భగవన్ రెడ్డి, మేక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు

మంథని ప్రభాతవార్త:



మంథని బార్ అసోసియేషన్ కు గురువారం ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా నూతన కమిటీనీ ఎన్నుకున్నారు .అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరి బాబు, ఉపాధ్యక్షుడిగా కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, జాయింట్ సెక్రె టరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సంతోష్, షబానా లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పట్ల పోరాడుతామని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పేర్కొన్నారు.

## నవోదయ విద్యార్థికి సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థి విక్రమ్ ఆదిత్యను రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలోని ఎస్పి వి పాఠశాలలో మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు చంద్రుపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి చెల్లించిన ఐదవ తరగతి విద్యా సంవత్సరం ఫీజును తిరిగి చెల్లిస్తున్నట్లు ప్రకటించారు.మచ్చు పేట గ్రామానికి చెందిన ఈర్ల విక్రమ్ ఆదిత్య బేగంపేట గ్రామంలోని ఎస్పివి పాఠశాలలో చదువుతుండగా నవోదయ అర్హత పరీక్షలో అర్హత సాధించినందుకు గాను బేగంపేట మచ్చుపేట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడిన గ్రామస్తులు సాయి ప్రగతి కరస్పాండెంట్ ముత్తే చంద్రమోళి సేవలను గుర్తు చేసుకుంటూ ఎస్పివి పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కేశనపల్లి తాజా మాజీ సర్పంచ్ నూనె కుమార్, బేగంపేట నాయకులు దాసరి శివ, ఇల్లందుల సంజీవ్, రుద్రవేణ మల్లేష్ , మచ్చుపేట నాయకులు తాళ్లపెల్లి కుమార్, గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, బక్కతట్ల కుమార్, పులిపాక రమేశ్ లు పాల్గొన్నారు.

## రేపు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో టిడిపి, టిఎన్‌టియుసి కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహి స్తామని సింగరేణి కాలరీస్ లేబర్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పార్టీ మాజీ కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు అన్నారు. గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో రామగుండం నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, సల్ల రవీందర్, చిటికెల రాజలింగం, గుండబోయిన ఓదెలు, పెగడపల్లి రాజనర్సు, నరెడ్డి స్వరాజ్యం, బరిగల కళావతి, చిట్యాల అశ్విని, శ్రీనివాస్, బెక్కం వీరేందర్, రొడ్డ బానమ్మ, మాటేటి లక్షి ్మ, కూసి నర్మదా, రామగిరి రాజేశ్వరీ, బండారి స్రవంతి, కామెర రాజబాబు, సుందిళ్ల స్వామి, వేల్పులకొండ నర్సయ్య తదితరులున్నారు.

# వ్యవసాయ సహకార సంఘ సర్వసభ సమావేశం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశంలో రైతులకు సంబంధించి రుణాల మంజూరు, పంటల రుణాల గురించి చర్చించారు. అలాగే సహకార సంఘానికి సంబంధించి జమ,ఖర్చుల వివరాలు, మరి ధాన్యం కొనుగోలు గురించి చర్చించి, రైతులకు లబ్ది జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, సహకార సంఘం ఉపాధ్యక్షులు రాజేశం, డైరెక్టర్లు, సహకార సంఘం సీఈఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :



భక్తుల కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగు బంగారం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున స్వామివారి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని వేద పండితులు భాస్కర్ శర్మ,నవీన్ శర్మలచే వేద మంత్రోచ్చారణ నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించటానికి పలు గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.భక్తులకు గొల్లపల్లికి చెందిన చాడ వెంకటరమణ దంపతులు అన్నప్రసాదం అందించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు సింగారపు కొమురయ్య,గంధం పరందములు దంపతులు, భంగి శివకుమార్ దంపతులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చందయ్యాపల్లెను రెవెన్యూ గ్రామంగా రేషన్ షాపు ఏర్పాటు చేయాలి

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సందయ్యాపల్లె గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగాను ఏర్పాటు చేయాలని అంతేకాకుండా రేషన్ షాపు పునః పరిశీలించాలని గ్రామంలో కలెక్టర్ కు జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు1995 లో గ్రామపంచాయతీగా ఏర్పాటు కాబడ్డ బుగ్గారం మండలం చందయ్యాపల్లెను రెవెన్యూ గ్ర్రామగా ఏర్పాటు చేయాలనీ జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అప్పుడు బుగ్గారం గ్రామపంచాయతీ నుండి చందయ్యాపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిందని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా రెవెన్యూ అధికారులకు చెప్పిన నేటికీ అధికారుల స్పందన లేదని కిషన్ రెడ్డి తెలిపారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్, ఇసుక, రెవెన్యూ ఆదాయం పాత పంచాయతీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చందయ్యాపల్లె పంచాయతీ వెల వెల బోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతే కాకుండా చందయ్యాపల్లెలో రేషన్ షాపు లేదని ప్రజలు చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారని దీనికోసం పలుమార్లు అధికారులకు విన్నవించిన స్పందిస్తలేరని వృద్ధులు బీద రైతులు రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే ప్రత్యేక వాహనము లేదా నెత్తి పైన మోసుకొని మూడు కిలోమీటర్లు దూరం నడవాల్సి వస్తుందని అన్నారు ఈ విషయంలో ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చొరవ చూపాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.చందయ్యాపల్లెలో రేషన్ షాపు, పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ విలేజు గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.అంతే కాకుండా నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల్లో రేషన్ షాపులు, రెవెన్యూ గ్రామాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రినీ కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం మా గోడు వినిపించుకోకపోగా తాజా మాజీ సర్పంచ్‌ల అరెస్టు లా..

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో టిఆర్ఎస్ తాజా మాజా సర్పంచులు నిర్బంధంబుగ్గారం మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లను, మహిళా సర్పంచ్ ల భర్తలను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి బుగ్గారం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. పెండింగ్ బిల్లుల కోసం నిరసనలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు అసెంబ్లీని ముట్టడించ కుండా ఆపేందుకు పోలీసులు బుధవారం రాత్రి నుండే మాది సర్పంచ్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సర్పంచ్ పదవీ కాలంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామని అన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం మాపై దృష్టి చాలించడం లేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు. శాంతి యుతంగా మా నిరసనలు తెలుపుతూ మా బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగాపూర్, యశ్వంతరావు పేట సర్పంచ్ లు బోరగండ్ల జగన్, కోల రాజు లతో పాటు బుగ్గారం, చిన్నాపూర్, షేకల్ల, సిరికొండ సర్పంచ్ ల భర్తలు మూల శ్రీనివాస్ గౌడ్, ధమ్మ నర్సింగ్, వెల్కటూరి రమేష్, చెన్నమల్ల ప్రవీణ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### తాజా మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు దమ్మ అంజయ్య

చందుర్తి,ప్రభాతవార్త:



సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తాజా మాజీ సర్పంచుల ఫోరం జేఏసీ అధ్యక్షుడు దుమ్ము అంజయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులను ఆపాలన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో చందుర్తి మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గురువారం ఉదయాన్నే వారి ఇండ్లలోకి వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గత కొంతకాలంగా మాజీ సర్పంచులు పోరాటం చేస్తున్నారన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు దశలవారీగా ఆందోళన చేసి ప్రభుత్వానికి విన్నవించిన మాజీ సర్పంచ్లను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న మమ్మల్ని అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులు చేయడమే నా ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు ఆపాలని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో కమలాకర్ రావు, దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్ లు ఉన్నారు.

## తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

గొల్లపల్లి ప్రభాతవార్త :



చలో అసెంబ్లీ' ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారంతో తాజా మాజీ సర్పంచులను, నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు గురువారం తెల్లవారుజాము వేళల్లో బీఆర్ఎస్ మాజీ సర్పంచుల ఇళ్ల వద్దకు వెల్లి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మాజీ సర్పంచులు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారంతో వారిని పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి ముందస్తు అరెస్ట్ చేశార.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము చలో హైదరాబాద్ వెళ్లడం లేదని చెప్పినా వినకుండా పోలీసులు తమను అరెస్టు చేశారని మండిపడ్డారు. కొద్ది నెలలుగా తాము చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన ప్రతిసారీ తమను ఇలాగే పోలీసులతో ప్రభుత్వం అరెస్టు చేయిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులను, బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు అలిశెట్టి రవీందర్, మాజీ సర్పంచులు బలబత్తుల కిషన్, నల్ల శ్యామ్ లను అరెస్టు చేశారు.

## మంత్రి వర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించాలి

చెన్న కుమారస్వామి

ఎండపల్లి ప్రభాతవార్త:



తెలంగాణలో మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు కేటాయించాలని: ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి డిమాండ్ చేషారు , వారు మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మా జనాభా ప్రకారం మాదిగలకు రెండు మంత్రి పదవులు ఉండేవి ,అలాగే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న చేసినటువంటి కుల గణన ఆధారంగా మా జనాభా దామాషా ప్రకారం మాకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని, అలాగే ఇప్పుడు ఉన్న శాసనసభ్యులలో పార్టీకి అత్యంత విశ్వాసపాత్రుడు అయినా మాదిగ శాసనసభ్యులు అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి కేటాయించాలని, అలాగే పార్టీలు మారిన వారికి కాకుండా పార్టీకి విధేయుడుగా ఉన్న వారికీ మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స

గొల్లపల్లి ప్రభాతవార్త :

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రాజేశ్వరరావు సహకారంతో వెనుగుమట్ల గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది 50 మంది వైద్య శిబిరానికి రాగా వైద్య పరీక్ష ల అనంతరం 22 మందికి కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు.గురువారం రోజున వారిని ఇంటికి పంపించారు వారికి లయన్ రాజేశ్వరరావు పండ్లను పంపిణీ చేశారు.ఈ శిబిరం లో ఏ ఎన్ ఎం మాదాసు విజయ,ఏం ఎల్ హెచ్ పి కరుణ,ఆశా వర్కర్ నిర్మల లు సేవలందించారు

# సకాలంలో సెర్ప్ కింద నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలి

**50శాతం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలి -రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డిఎన్.లోకేష్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





సకాలంలో సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డిఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ డి.దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డిఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండిరగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండిరగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్‌గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ఎస్ఇటిపై ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం.కాళిందిని, అడిషనల్ డిఆర్‌డిఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

ముస్తాబాద్, ప్రభాతావార్త:





మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా చిప్పలపల్లి గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరా పై అధికారులను ఆరా తీశారు. డిమాండ్ ఎం? సరఫరా ఎంత అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ప్రాంతం, ఎస్సీ కాలనీ లో పర్యటించి, నీటి సరఫరా పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ వేసవిలో ఎక్కడా తాగు నీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. దీనికి కావాల్సిన సామాగ్రిని సేకరించాలని, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలివిద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ లోని మోడల్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు పరిశీలించారు. అనంతరం హాస్టల్ లో కిచెన్ గది, స్టోర్ రూమ్, సామాగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ, సిబ్బంది రిజిస్టర్, ల్యాబ్, మందులు పంపిణీ చేసి గది, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సర్కార్ ఆసుపత్రిల్లోనే ఎక్కువ సంఖ్యలో డెలివరీ లు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇక్కడి పిహెచ్ కి కావాల్సిన వైద్యులు, సిబ్బందిని త్వరలో నియమిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు జానకి, ప్రేమ్ కుమార్, రాము, ఎంపీడీవో బీరయ్య, డాక్టర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
- **జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం**
- **హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని గురువారం కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే సమక్షంలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్ధవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పని చేయాలని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్ములనకు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని తెలిపారు.. నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో తాము ముందుకు వెళ్లి గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఏఓ అఫ్జల్ బేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పి.ఎఫ్,ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

**వారధి సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:



వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది.సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ సకాలంలో ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీమణులకు రంజాన్ కానుకలు అందించిన బిజెపి నేతలు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

గురువారం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ముస్లిం పేద మహిళలకు రంజాన్ కానుకలు



ఇవ్వడం జరిగింది. గత 20 సంవత్సరాల నుంచి రంజాన్ కు కానుకలు ఇవ్వడం ప్రతాప రమకృష్ణ చేస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ముస్లిం సోదర సోదరీ మనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పండుగలు అందరం సంతోషంగా నిర్వహించు కోవాలని రెండు దశాబ్దాలకు పైగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది బిజెపి పార్టీ విధానం దేశద్రోహులకు మాత్రమే వ్యతిరేకం కానీ కుల మతాలకు అతీతం అందుకు నిదర్శనమే మోడీ 32 లక్షల రంజాన్ కిట్లు దేశవ్యాప్తంగా పేద ముస్లిం కుటుంబాలకు అందించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ పిన్నిటి హన్మండ్లు, సగ్గు రాహుల్ అన్నం నరసయ్య రేగుల శ్రీకాంత్ ముస్లిం నాయకులు దులేభాష తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ కింద అందుబాటులో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలంలోని 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా రైతులకు ఎస్సీ,ఎస్టీ జనరల్,చిన్నా సన్న కారు మహిళ రైతులకు ఎస్ఎంఏఎం పథకం కింద రోటవేటర్లు,స్ప్రేయర్లు విత్తన,ఎరువులు వేసే యంత్రాలు,అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల రైతులు తమ యొక్క భూమి పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి తోపాటు అప్లికేషన్ ఫారం జతపరచి ఇవ్వగలరని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.ఈ పథకంలో లక్ష పైన ఉన్న పరికరాలకు ఎకరా భూమి కలిగి ఉండి,లక్ష లోపు ఉన్న పరికరాలకు ఎకరం లోపు భూమి కలిగి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు.

## రాయితీపై మహిళ రైతులకు పనిముటు

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని మహిళా రైతులందరకి ఓదెల మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తెలిపారు వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా స్మమ్ పథకం ద్వారా రాయితీపై మహిళా రైతులకు మాత్రమే మహిళల పేరు మీద నే భూమి ఉండాలి అలాగేట్రాక్టర్ ఆర్ సి కూడా మహిళా రైతు పేరు మీదనే ఉండాలి వ్యవసాయ రాయితీపై, బ్యాటరీ స్పెయర్, పవర్ స్ప్రేయర్, రూట్ వేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ ఈ వ్యవసాయ పనిముట్లను మహిళ రైతులకు వర్తించనన్నారు వీటికి అప్లికేషన్ లో దరఖాస్తు పత్రాలు భూమి పాస్బుక్ ఆధార్ ఆర్ సి బుక్కు లతో అప్లికేషన్ చివరి తేదీ 29 3 2025 లోపల అప్లికేషన్ పెట్టుకోవాలని మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఏవో భాస్కర్ తెలిపారు

## ముస్లిం కుటుంబాలకు జైపాల్ రెడ్డి రేషన్ కిట్ల పంపిణీ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లీం కుటుంబాలకు మైత్రి గ్రూప్ (చెర్మన్ కొత్త జయపాల్ రెడ్డి రేషన్ కిట్‌లు పంపిణీ చేశారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గోదాంగడ్డలో గల మసీద్ వద్ద సుమారుగా 200మంది ముస్లీం సోదరులకు జయపాలన్న మిత్రమండలి సభ్యులు రేషన్ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓ ఛానల్ ఎం.డి. సుజన్‌రావు మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా కొత్త జయపాల్ రెడ్డి సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో ఎల్లప్పుడు ముందు ఉంటారన్నారు. అందులో భాగంగానే రూ. 20లక్షలతో 2వేలకు పైగా పేద ముస్లీం కుటుంబాలకు రేషన్ కిట్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 200లకు పైగా ముస్లీంలకు పంపిణీ చేశామని, మరో నాలుగు రోజులు ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతీ ఏడు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జయపాలన్న మిత్రమండలి ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. అఖిల్‌అహ్మద్‌ఖాన్, ఖాలీద్ అక్బర్, అమ్జద్‌లాలా, ఖాలీద్‌సాబ్, మతిన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హార్వెస్టర్ల యజమానులతో సమావేశం

**చందుర్తి మార్చి 27 ప్రభాతవార్త:**



కొద్ది రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో చందుర్తి మండలంలో హార్వెస్టర్ యజమానులతో గురువారం తాహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారిని అనుష సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా తాహ సిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పంట పూర్తిస్థాయిలో ఎండిన తర్వాతనే కోయాలని,వరి కోసేటప్పుడు 18 నుండి 19 ఆర్పిఎం వినియోగించాలన్నారు, తాలు లేకుండా ఫ్యాన్ వాడాలన్నారు, ఎండిన వరి కోస్తే రైతులకు లాభాలు ఉంటాయి అన్నారు, ఈ నిబంధనలు హార్వెస్టర్ యజమానులు తప్పక పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల అభ్యున్నతికి కృషి చేయాలి

**చందుర్తి మార్చి 27 ప్రభాత వార్త:**



ముదిరాజ్‌ల అభ్యున్నతికి ప్రభుత్వం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో గురువారం మండల ముదిరాజు సంఘ సభ్యుల సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు, మత్స్య కార్మిక జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ ముదిరాజులను బిసి ఏ లో చేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు, మండల కేంద్రంలో ముదిరాజ్ భవన నిర్మాణం పూర్తికాక కొంత పని అసంపూర్తిగా ఉన్నందున నిర్మాణానికి కృషి చేస్తామన్నారు,భవన నిర్మాణంకు మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు, అలాగే బొజ్జ కనకయ్య పదివేల రూపాయలను భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘ ఉపాధ్యక్షులు పంబాల దేవరాజు నాయకులు నర్సయ్య,రేగుల పర్శరాములు, మర్రిపల్లి రమేష్, కంకణాల శేఖర్,సర్గు నరేష్, అంబర్ శేఖర్, పిట్టల బాబు, వెంకటస్వామి, బొజ్జ కనకయ్య, నర్సయ్య, మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఓపి పేషంట్లకు ఇబ్బందులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖనిలోని సింగరేణి ఆసుపత్రిలో ఓపి పేషంట్లకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీనులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే పేషేంట్లు ఆసుపత్రిలో ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ గదులు దగ్గరగా ఉండడంతో క్యూ (లెన్‌లో పేషేంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే హాస్పిటల్ యాజమాన్యం ఈ ఓపి గదులను ఒకే చోట కాకుండా వేరే చోటికి మార్చి వారి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని గత కొన్ని నెలల క్రితం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడడం జరిగిందని, కానీ అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆర్థో ఓపి, జనరల్ ఓపిలకు వచ్చే పేషేంట్లు క్యూ (లెన్‌లో ఇరుకుగా ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం స్పందించి ఆర్థో ఓపి గాని, జనరల్ ఓపి గదులలో ఏదో ఒక దానిని ఇతర చోటకు మార్చి ఔట్ పేషెంట్‌లకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## 29న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల పర్యటన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 29న పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటించనుందని పెద్దపల్లి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, యాసర్ల రాజ్ కుమార్, భూక్య సాయిరాం నాయక్, సూర వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.

## చందుర్తిలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ

**చందుర్తి ప్రభాతవార్త:**





చందుర్తి మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అవరణలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. 1 ఏప్రిల్ 2023 నుండి 31 మార్చి 2024 వరకు రూ.3 కోట్ల 77 లక్షల 30 వేల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అదికారుల వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో వివరాలను వెల్లడించారు. పది బృందాలతో 15 మార్చి నుండి 27 తేది వరకు ఎస్ఆర్ పి, డిఆర్పి, వీఎస్ఏలు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. డిఆర్ పి లు మాట్లాడుతూ పలు గ్రామాల్లో కార్యదర్శుల సంతకాలు లేకుండానే పేమెంట్ చేశారన్నారు. పని ప్రదేశంలో పనుల గుర్తింపు సంబధించిన బోర్డులు లేవన్నారు. ఎన్గల్ గ్రామంలో భార్యభర్తలకు వేర్వేరుగా ఇద్దరికి జాబ్ కార్డులు ఇచ్చారన్నారు. ఒకరి పేరు మీద జాబ్ కార్డు రద్దు చేయాలని అధికారులు సిబ్బందికి సూచించారు. చాల గ్రామాల్లో మొక్కలు తగలబడి పోయాయని తెలిపారు. ఉపాది పనులలో కొలతలు సక్రమంగా చేయలేవన్నారు. మాస్టర్లలో కూలీల సంతకాలు, రికార్డులు సక్రమంగా నిర్వహణ లేదని ఈజీఎస్ సిబ్బందికి రూ.55,392 రికవరీ రూ.11,000 జరిమానాలు వేశారు. డీఆర్డీవో బి.శేషాద్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అరుణ్ రెడ్డి, అంబుడ్స్ మెన్ రాజేష్ ఎంపిడిఓ ప్రదీప్ కుమార్, ఏపీవో రాజయ్య, టిఎలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆర్జీ I డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిగా సయ్యద్ సోహెల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 డిపార్ట్మెంట్స్ ఇన్‌ఛార్జిగా బ్రాంచి ఆఫీస్ బేరర్ సయ్యద్ సోహెల్‌ని నియమించినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ నెల 22న జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై అతని నియామాకాన్ని నిర్ణయించారని వారు తెలిపారు.

## మంత్రి నాగేశ్వరావు ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో దాదాపు 6వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పండించారని మొక్కజొన్న పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.